నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం, 19 మార్చి 2024 | పేజీలు 10

## ఎన్నికల కోడ్ అమలుపై నిరంతర పర్యవేక్షణ అవసరం

**ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**



పరిశీలిస్తున్న కమిషనర్ అరుణ

4లో..

## ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ ఓ. శ్రీనివాసులు**



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

3లో..



# వ్యూహ ప్రణాళికలను సిద్ధం చేస్తున్న అభ్యర్థులు



**ముఖ్య నాయకులు కలిసి మద్దతు కోరుతున్న అభ్యర్థులు**

**నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారానికి సిద్ధమవుతున్న టిడిపి, వైకాపా**

చంద్రగిరి, మేజర్‌న్యూస్

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి రావడంతో అధికార వైకాపా, ప్రతిపక్ష ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులు వ్యూహ ప్రణాళికలు సిద్ధం చేస్తూ ఎన్నికలు ఎలా ఎదుర్కోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో, అప్పటివరకు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహించిన అభ్యర్థులు , ఒకేసారిగా ఎన్నికల ప్రచారానికి బ్రేక్ ఇచ్చారు. ఎందుకు బ్రేక్ ఇచ్చారు అనుకుంటున్నారా... రానున్న ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలి.. ప్రత్యర్థులను ఎలా ఎదుర్కొని అధిగమించాలి అనే విషయాలపై వ్యూహ రచనలు అభ్యర్థులు మునిగి తేలుతున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పులివర్తి నాని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధికార పార్టీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి పోటీలో ఉన్నారు.

2లో..

ఒక్క అవకాశం ఇవ్వండి..

## మీ కష్టాల్లో తోడుంటా

**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఆర్.జె భరత్**



తనకు ఓటు వేయ్యాలంటూ కోరుతున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్

**కుప్పం, మేజర్ న్యూస్:**
తనకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని మీ అందరి ఆశీర్వాదం కోసం వచ్చాను నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే కుప్పం నియోజకర్గంను మరింత అబి,వృద్ధి చేసి చూపిస్తానని కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఆర్.జె భరత్. అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు వడ్డపల్లిలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

2లో..

## అవినీతికి పరాకాష్టగా ఏపీపీఎస్సీ



4లో..

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఎస్వి జూలో..

## అనారోగ్యంతో బెంగాల్ టైగర్ మృతి



మృతిచెందిన బెంగాల్ టైగర్ (ఫైల్‌ఫోటో)

**తిరుపతి (అర్బన్) (మేజర్ న్యూస్)** స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల నందు 7 సంవత్సరాల 6 నెలల వయసు గల బెంగాల్ టైగర్ అనారోగ్యం కారణంగా ఆదివారం(17వ తేదీ ) రాత్రి మరణించడం జరిగిందని జూ క్యూరేటర్ సి.సెల్వం తెలిపారు.ఈ పులి 2016లో జూ పార్క్ నందు జన్మించిందని ,పుట్టుకతోనే రెండు కళ్ళు కనిపించవని అన్నారు. ఈ పులికి 2019లో పరీక్ష చేయించగా ఎపిలెక్టివ్ సీజర్ వ్యాధితో బాధపడుతున్నట్లు సిబ్బంది గుర్తించి ఆ రోజు నుంచి చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు.

2లో..

## వరుస చోరీలతో...ప్రజలు బెంబేలు

**మొరాయించిన నిఘా కెమెరాలు...పోలీసులకు సవాలు విసురుతున్న దొంగలు**



**నాయుడుపేట,మేజర్ న్యూస్**
వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలు ఎత్తిపోతున్నారు. కేవలం పది రోజుల వ్యవధిలో మూడు దొంగతనాలు జరగడంతో ..నాయుడుపేట పట్టణంలో దొంగలు వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాలు విసరడమే కాక, పట్టణ ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆదివారం రాత్రి దర్గా రోడ్ లోని బంగారు దుకాణం, ప్రొవిజన్ స్టోర్‌ల షట్టర్లు పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. రెండు రోజుల క్రితం తిరుమల ఆయిల్ దుకాణం షట్టర్ పగలగొట్టి నగదు దోచుకెళ్లారు.గత పది రోజుల క్రితం మూడు ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్లడంతోపాటు ఓ పోలీస్ అధికారి ఇంట్లో తాళాలు పగలగొట్టి మరీ దొంగతనానికి పాల్పడ్డారు



2లో..

# పోలింగ్ ప్రక్రియ విధులపై అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

**ఎన్నికల విధులు కేటాయించబడిన**
**ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి**
**కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీ శ**

**తిరుపతి, ప్రతినిధి మేజర్ న్యూస్ ...** ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో త్వరలో లోక్ సభ, శాసన సభ 2024 సార్వత్రిక ఎన్నికలు జరగనున్నవని, పోలింగ్ ప్రక్రియపై అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్ధవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీ శ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు త్వరలో లోక్ సభ, శాసన సభ 2024 సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియపై అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు, కొంత మంది ప్రిసైడింగ్ అధికారులకు తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి స్వయంగా శిక్షణ ఇచ్చి పలు సందేహాల నివృత్తి చేశారు.

2లో..

## రంజాన్ వేళలు

ఇఫ్తార్ ( సాయంత్రం)
6.24 ( మంగళవారం )
సహోరీ ( ఉదయం)
4.53 (బుధవారం )

మొదటిపేజీతరువాయి....

### ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ కష్టాల్లో తోడుంటా.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న భరత్

కుప్పం మున్సిపాలిటీలోని వడ్డిపల్లి గ్రామంలో సోమవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి తనకు ఒక అవకాశం ఇవ్వాలని, రాబోయే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భరత్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కుప్పంలో మార్పుకు శ్రీకారం చుట్టాలని తెలియచేశారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

### మండలంలోని దుకాణదారులతో సమావేశం

**చిట్టమూరు మేజర్ న్యూస్...**ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున కొనుగోళ్లు,లావాదేవీలు నిర్వహించే వారి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలని చిట్టమూరు తహసిల్దార్ కే శ్రీనివాస్ శర్మ కోరారు.సోమవారం చిట్టమూరు మండలంలోని ప్రింటింగ్ ప్రెస్,క్లాత్ షాప్స్,టెంట్ హౌస్,రెస్టారెంట్, చికెన్,గోల్డ్,కూల్ డ్రింక్స్,మినరల్ వాటర్ ప్లాంట్,కళ్యాణ మంటపం, మెస్ ,హొటల్,ఫర్నీచర్ షాప్,ప్రైవేటు దుకాణదారు లతో సమావేశాన్ని నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల దుకాణాలను ఆసరాగా చేసుకుని నాయకులు పెద్ద ఎత్తున కొనుగోళ్లకు పాల్పడే అవకాశం ఉన్నందున, బల్కుగా కొనుగోలు చేసే వారి వివరాలను తెలియజేసి సహకరించాలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రత్యేక నిఘా ఉందన్న తహసిల్దార్ దుకాణదారులు అధికారులకు సహకరించి, అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు డిప్యూటీ తాసిల్దార్ విజయలక్ష్మి,రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నిరంజన్,ఆర్ఐ మధులత,వీఆర్వోలు కోటయ్య, స్థానిక సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

### పెద్దకాపుని కలిసి మద్దతు కోరిన
## కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట (మేజర్ న్యూస్)

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం విన్నమాల గ్రామానికి చెం దిన పెద్దకాపు అరవ భూమి శ్రీనివాసులు రెడ్డిని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆయన స్వగృహంలో కలిశారు. రాను న్న ఎన్నికల్లో అయన మద్దతు కోరుతూ నియోజ కవర్గంలో తన గెలుపుకు మీ వంతు కృషి చేయా లని కోరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసు లరెడ్డి సంజీవయ్యతో మాట్లాడుతూ మీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని విన్నమాల గ్రామ ఓటర్లందరి తరఫున హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విన్నమాల గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి, కలికి మాధవరెడ్డి, పి ఎం ఆర్ ఎర్త్ మూవర్స్ అధినేత. పోచారెడ్డి మహేష్ రెడ్డి (పి ఎమ్ ఆర్)మెస్ భాస్కర్ రెడ్డి, యువ నాయకుడు. భావన్ .తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసరెడ్డితో మాట్లాడుతున్న సంజీవయ్య

# నెలవల విజయశ్రీని ఆశీర్వదించి, గెలిపించండి

### మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం.



మాట్లాడుతున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం

**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ ని ఆశీర్వదించి గెలిపించాలని మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం కోరారు. సోమవారం ఆయన ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ తో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నాయుడుపేట పట్టణంలోని నవోదయ,విశ్వ భారతి ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి కరస్పాండెంట్లను, ఉపాధ్యాయులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల ఉపాధ్యాయులకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టబోతున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి నానాబాల సుబ్బారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బిరదవాడ నారాయణ,తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, దాసరి సాధికారిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమిడి సెట్టి వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, 49 వ బూత్ కన్వీనర్ వాకిలి వెంకటేశ్వర్లు,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు రెహమాన్, పార్లమెంట్ కార్యదర్శి మొండెం బాబు ,జువ్వలపాలెం రవి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ప్రజాగళం విజయంతో కూటమిదే అధికారం

### పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్ స్పష్టం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**రాష్ట్రంలో జగన్ రెడ్డి అవి నీతి ప్రభుత్వాన్ని గద్దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజాగళం సభ విజయంతో జనసేన, టిడిపి, బిజెపి, కూటమిదే విజయ మని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్ స్పష్టం చేశారు. సోమవారం తిరుపతి టిడిపి పార్లమె ంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశ ంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ ప్ర భుత్వాన్ని తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, నిన్న జరిగిన ప్రజాగళం సభకు లక్షల్లో ప్రజలు వచ్చి మద్దతు తెలపడం దీనికి నిదర్శమని పేర్కొన్నారు. జగన్ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వ నా శనం అయిందని, వైసిపి, కాంగ్రెస్ పార్టీలో వేరు కాదని ఈ రె ండు పార్టీలో ఒకే కుటుంబానికి చెందిన అన్నారు. జగన్ చేసిన అరాచకాలకు ప్రజలు ఆగ్రహించి ఈ ప్రభుత్వన్ని అధికారం నుంచి దిం పాలని ఆవేదనతో ప్రజలు రగిలిపోతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి మంత్రులు అవినీతిలో పోటీపడుతున్నారని, దీంతో జగన్ ప్రభుత్వం ప్రజలలో ఎలా మోసం చేస్తుందో వారికి అర్థమైంది అన్నారు. కేంద్ర సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72% పూర్తి చేసింది, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ను అడ్డుకున్నారని, వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అధ్వాన్నంగా మారాయని మండి పడ్డారు. జగన్ పాలనలో ఆర్థిక దుర్వినియోగం, అవినీతి కి మారుపేరుగా తయారైందని విమర్శించారు. కలెక్టరేట్ కార్యాలయాలు, రైతు బజార్ భవనాలు, ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను జగన్ ప్రభుత్వం తనఖా పెట్టిం దన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి చేసిన దుర్మార్గ పాలనతో ప్రజలు టిడిపి జనసేన బిజెపి కూటమికి అండగా నిలిచి, ఘన విజయం సాధించేందుకు కృషి చేస్తారని తెలిపారు.

### 12వ వార్డ్ ఇన్చార్జిగా ఆర్ఆర్ కిషోర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**రానున్న ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ బలోపేతం కోసం నగర పరిధిలోని వివిధ వార్డులకు ఇన్చార్జిలను అధ్యక్షులను నియమించారు. ఇందులో భాగంగా జనసేన 12వ వార్డు ఇన్చార్జిగా ఆ ర్ఆర్ కిషోర్ ను జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ నియమించారు. ఆర్ఆర్ కిషోర్ తిరుపతి ని యోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాను నైనికల్లో జనసేన అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# పోలింగ్ ప్రక్రియ విధులపై అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్ధవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని, ఎన్నికల నియోజకవర్గ స్థా యి మాస్టర్ ట్రైనర్లకు, ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్ర మంలో పాల్గొని తెలిపారు. పొరపాటు జరిగిన తర్వాత సరిదిద్దు కోవడం కంటే ముందుగానే పూర్తిగా అర్థం చేసుకొని పొరపాట్లను జరగకుండా చూడడమే ఎన్నికల పోలింగ్ విధుల్లో అతి ప్రధానమైన బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా లోటుపాట్లు లేకుండా పోలింగ్ విధులకు సిద్ధం కావాలని సూచించారు. ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని, వీటిని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లు సరైన అవగాహన కలిగి ఉంటే కిందిస్థాయి ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సక్రమంగా అవగాహన కల్పించగలుగుతారని, లేకుంటే పూర్తిస్థాయిలో పోలింగ్ విధుల పట్ల అవగాహన కల్పించలేరన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ట్రైనర్లు పూర్తిగా పోలింగ్ విధులను అర్థం చేసుకుని కిందిస్థాయి సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. అందరూ కూడా భారత ఎన్నికల సంఘం అందించిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఎన్నిక కూడా కొత్తగానే ఉంటుందని భావించి పోలింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు. అలాగే ఈవిఎం వాడకంపై అవగాహన, వివిధ ఫార్మాట్ల పై చక్కగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రామ్మోహన్, ఎస్డిసి మురళి, మాస్టర్ ట్రైనర్లు చంద్రమౌళి, చెన్నయ్య పోలింగ్ విధులు, ఈవీఎంల పనితీరు, వినియోగం, వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్ల పరిశీలన, బ్యాలెట్ యూనిట్ లో అభ్యర్థుల పేర్లకు ఎదురుగా ఓటరు నొక్కే బ్లూ బటన్లు ముందస్తు పరిశీలన మొదలైన పోలింగ్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ప్రక్రియ ముగిసిన అనంతరం ఈవీఎంలు అప్పగించాల్సిన రిసెప్షన్ సెంటర్ వరకు చేపట్టాల్సిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని అధికారులు సద్వినియోగం చేసుకొని ఎటువంటి పొరపాట్లు జరగకుండా సజావుగా పోలింగ్ నిర్వహించేలా వారి నియోజక వర్గంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని వారికి ఈ సందర్భంగా ఆయన కోరారు. జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర, ట్రైనింగ్ నోడల్ అధికారి రామ్మోహన్, ఎస్డిసి మురళి, మాస్టర్ ట్రైనర్లు చంద్రమౌళి, చెన్నయ్య పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## వరుస చోరీలతో... ప్రజలు బెంబేలు

.వరస చోరీలకు పోలీసుల అడ్డు కట్ట వేయలేకపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పట్టణ వ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో దొంగతనాలను అడ్డుకట్ట వేయడంలో మరియు దొంగతనం జరిగిన వెంటనే దొంగలను పట్టుకోవడం లో పోలీసులు సఫలం అయ్యేవారు. కానీ నేడు పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేయక పోవడం, పోలీసుల గస్తీ కొరవడినందువల్లే వరస చోరీలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు రోజులకోసారి పట్టణంలో ఏదో ఒక ప్రాంతంలో దొంగతనాలు జరగుతు ండడంతో ఏ రోజు ఏ ప్రాంతంలో దొంగతనాలు జరుగు తాయో అని పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇకనైనా పట్టణములో నాణ్యత గల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, చోరీలపై ప్రత్యేక నిఘా వేయడం తోపాటు పోలీసు గస్తీ పటిష్టంగా నిర్వహించి దొంగల బారి నుండి ప్రజలను కాపాడాల్సిన అవసరం ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు

### .వ్యూహ ప్రణాళికలను సిద్ధం చేస్తున్న అభ్యర్థులు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఇంతవరకు ప్రకటించలేదు. తెలుగుదేశం పార్టీలో టికెట్ ఆశించిన డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి ఈనెల 24వ తేదీన తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ బడి సుధా యాదవ్ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపే అవకాశాలు ఉన్నాయి. దీంతో అభ్యర్థులు గెలుపు కోసం వ్యూహరచనలు చేస్తూ పలువురిని కలిసి తమ మద్దతును కోరుకుంటున్నారు. నియోజకవం ంలోని పార్టీ బలబలాలపై అంచనాలు వేస్తూ, బలహీనంగా ఉన్న గ్రామాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చలు జరుపుతూ ముందుకు పోతున్నారు. రెండు మూడు రోజుల్లో అభ్యర్థులు తమ ప్రచారాలను ముమ్మరం చేసే అవకాశం కనబడుతుంది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి రావడంతో పాటు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నికల వేడి వేసవి వేడుకన్నా వందరెట్లు అధికంగా ఉంటుంది. ఇప్పటికే నియోజకవర్గంలో ఇరువురు అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు అన్ని మండలాల్లో ఒకటి రెండుసార్లు ఇంటింటి పర్యటన చేశారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని అభ్యర్థులు ముమ్మ రంగా ప్రచారాన్ని నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులు మండలానికి ఒకరు చొప్పున ప్రచారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అయితే ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డికి ఒంగోలు ఎంపీ టికెట్ ఇవ్వడంతో కొంత క్లిష్ట పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే తన కుమారుడి మోహిత్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించే అవ కాశం పెద్దగా లేదు. ఇది ఒక రకంగా మోహిత్ రెడ్డి కి మైనస్ గా చెప్పుకోవచ్చు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నాని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు ఆయన కుటుంబం సిద్ధమైంది. అయితే ఇటీవల టిడిపి మహిళా నేత నాని సతీమణి సుధా రెడ్డికి తుమ్మలగుంటలో జరిగిన వాగ్వివాదములు కాలు బెనకడంతో ఆమె ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలని వైద్యులు చెప్పినట్లు సమాచారం. ఇది పులివర్తి నానికి మైనస్ మారింది.

**ఎక్కడ చూసినా అదే....**చంద్రగిరి నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు అన్న చర్చ మొదలైంది. టి అంగడి కాడ, రచ్చబండ కాడ, ఎక్కడ నలుగురు కలిస్తే అక్కడ ఇదే చర్చ జరుగుతోంది. అధికార వైకాపా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు బలమైన వారు కావడంతో ఈ చర్చ మొదలైంది. పలువురి మద్దతు కోరుతున్న అభ్యర్థులు..చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నాని నియోజకవర్గంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో నా యకుల మద్దతును కోరుతున్నారు. వారి నివాసానికి వెళ్లి, వారిని సన్మానించి తమ గెలుపుకు సహకరించాలని మద్దతు కోరుతున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి నియోజకవర్గంలో ఉన్న టౌన్ బ్యాంక్ చైర్మన్ మురళీ కృష్ణారెడ్డి, తిరుపతి టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి లతోపాటు నియోజకవర్గంలోని ముఖ్య నా యకులు కలిసి ఆయన మద్దతు కోరారు. అధికార పార్టీకి చెందిన అభ్యర్థి మోహిత్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ యండమూరి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సన్మానించి మద్దతు కోరారు. ఏది ఏమైనా రెండునెలలు రాజకీయాలు రసవంతంగా ఉంటాయి.

## శాటిలైట్ ఫోన్లపై అధికారులకు శిక్షణ


అధికారులకు శిక్షణను ఇస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**కూంబింగ్ సమయంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఉపయోగించే శాటిలైట్ ఫోన్ల వినియోగం పై బీఎస్ ఎన్ ఎల్ అధికారులు టాస్క్ ఫోర్సు పోలీస్ అధికారులకు శిక్షణను ఇచ్చారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో బీఎస్ ఎన్ ఎల్ ఏజీఎం లక్ష్మీ నారాయణ శాటిలైట్ ఫోన్ల పనితీరు గురించి వివరించారు. వాటిని ఎలా ఉపయోగించాలి, ఎలాంటి ప్రాంతాల్లో వినియోగించాలి, వాటి వలన కలిగే ప్రయోజనం గురించి విశదీకరించారు. దీనిపై కూబింగ్ చేపట్టే అధికారులతో గ్రూప్ డిస్కషన్ చేపట్టారు. కొన్ని కేస్ స్టడీలను తెలిపారు. అనంతరం టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆపరేషనల్ టీమ్ లతో ఇంటరాక్ట్ అయ్యారు. శాటిలైట్ ఫోన్ల ద్వారా కమ్యూనికేషన్ ఎలా, ఎవరికి చేర వేయాలని తెలిపారు. దీనిద్వారా అత్యవసర సమయాల్లో మరో టీమ్ నుంచి సహకారం తీసుకునే వీలు ఉంటుందని చెప్పారు. ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ ఎస్ ఐలు, ఆపరేషన్ టీములు పాల్గొన్నారు. కూంబింగ్ సమయంలో ఉపయోగించే శాటిలైట్ ఫోన్ల వినియోగం పై బీఎస్ ఎన్ ఎల్ అధికారులు టాస్క్ ఫోర్స్ అధికారులకు సోమవారం శిక్షణ కార్యక్రమం చేపట్టారు.

## వైద్యాధికారికి ఘన సన్మానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటినగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్యాధికారి పనిచేస్తున్న మురళీకృష్ణ పదోన్నతి పొందిన వైద్యాధికారికి ఘన సన్మానం చేశారు. కార్వేటి నగరం ప్రభుత్వ ఆసుపత్రి లో అనాస్తిసియా ప్రమోషన్ పై శ్రీ కాళహస్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సివిల్ సర్జన్ అసిస్టెంట్ గా బదలి అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇతని ఇతని సేవలు కొనియాడారు. వైద్యులు ప్రభా వతి గోపీనాథ్ సిబ్బంది ఆత్మీయ సమావేశంలో డాక్టర్లు, స్టాఫ్ నర్సులు సిబ్బంది అభినందనలు తెలిపారు.


వైద్యాధికారిని సన్మానిస్తున్న దృశ్యం

## శ్రీ కొండ మల్లేశ్వర స్వామికి ప్రత్యేక హారతి


అలంకరణలో స్వామివారు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసివున్న శ్రీ జ్ఞాన ప్రసూ నాంబ సమేత శ్రీ కొండ మల్లేశ్వర స్వామి ఆల యములో సోమవారం ప్రత్యేక హారతి కార్యక్ర మాన్ని నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పంచముఖ ఆంజ నేయ స్వామికి పూజలు చేసి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ ఓ. శ్రీనివాసులు


మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిర్వహణలో చిత్తూరు నియోజకవర్గం మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా ఉండేలా అధికారులు పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.ఓ.పి.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు మున్సిపల్ కమిషనర్ ఏ ఆర్ ఓ.డాక్టర్ జె.అరుణ, డిఎస్పీ లా అండ్ ఆర్డర్ నోడల్ ఆఫీసర్ రాజ గోపాల్ రెడ్డిలతో కలసి 172 చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్టి,విఎస్టి, టిమ్స్ నోడల్ ఆఫీ సుర్లు వారి సహాయ సిబ్బంది ఎన్నికల్లో నిర్వహించవలసిన బాధ్యతల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి,ఆర్ ఓ మా ట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో బాగంగా చిత్తూరు నియోజకవర్గం మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా ఉండేలా అన్ని రకాల టిమ్స్ అధికారులు వారి సహాయక సిబ్బంది అం దరు సమన్వయ చేసుకొని చిత్తూరు నియోజకవర్గం లో ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ నెల 16 సాయంత్రం 3 గంటల నుండి మోడల్ కోడ్ ఆఫ్ కాంట్రాక్టు అములలోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఎన్నికల నియమావళి వందకు వంద శాతం పాటించి ఎన్నికల విధులు నిర్వహించాలని సంబందితా నోడల్ అధికారులను ఆదేశించారు.ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి టిమ్స్ రోజు వారికి రిపోర్టులు రోజుకు రెండు సార్లు నియోజకవర్గం యం సి సి నోడల్ అధికారికి పంపించాలన్నారు. చిత్తూరు నియోజకవర్గం లా అండ్ ఆర్డర్ కు సంబందించి డిఎస్పీతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహిచే సమావేశాలు ర్యాలీలు నిర్వహణకు సంబంధించి ముందుగానే డిఎస్పీ నుండి పర్మిషన్ పొందాలన్నారు. రాజకీయ పార్టీల కు సంబంధించి ప్రింటింగ్ ప్రెస్ లో ప్రింటింగ్ చేస్తే సంబందితా ప్రింటర్ పేరు, ఎన్ని కాపీలు వేసియున్నారుని పూర్తి వివరాల రిపోర్టు ను పంపించాలన్నారు. ఆర్టికల్స్, మద్యం,డబ్బులు సీజ్ చేసిన వెంటనే ముందుగా సంబందితా పోలీసు స్టేషన్లో అందజేయాలన్నారు.సి విజిల్ యాప్ ద్వారా,కాల్ సెంటర్,ఆర్ ఓ నుండి వచ్చే ఫిర్యాదుల ను 100 నిమిషాల్లో పరిశీలించి రిపోర్ట్ ను జిల్లా ఎన్నికల అధికారికి పంపించాల న్నారు .ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి టిమ్స్ జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు వివిధ రకాల టిమ్స్ నోడల్ ఆఫీసుర్లు, సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనపల్లి లక్ష్మయ్యకు రాష్ట్రస్థాయి పదవి


అనపల్లి లక్ష్మయ్య

**నాయుడుపేట (మేజర్‌న్యూస్):**పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమా నిగా కార్యకర్తగా అందరికీ సుపరిచితులైన అన పల్లి లక్ష్మయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగ జనరల్ సెక్రటరీగా నియమించారు. అన పల్లి లక్ష్మయ్య మాట్లాడు తూ తన పైన ఎంతో నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ,కృషి చేసిన సూళ్లూ రుపేట శాసనసభ్యులు సంజీవయ్యకు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులందరికీ కృతజ్ఞతలు తె లుపుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట శాసనసభ్యునిగా సంజీవయ్య గెలుపు కృషి చేస్తానన్నారు.

## ఐ ఆర్ ఎం కళాశాలలో ఎమ్ -సెట్ కోచింగ్ ప్రారంభం


మాట్లాడుతున్న బిఎం దయానిధి

**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం పట్టణంలోని ఐ ఆర్ ఎం కళాశాల నందు ఎమ్- సెట్ కోచింగ్ ను సోమవారం కళాశాల చైర్మన్ బి.యమ్. దయానిధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోచింగ్‌కు అ నుభవజ్ఞులైన రాష్ట్రస్థాయి అధ్యాప కులచే బోధనా కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కుప్పంలో విద్యా ర్థిని, విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్ళి కోచింగ్ తీసుకుంటున్నారనే భావంతో మంచి నాణ్యమైన విద్యను కుప్పం విద్యార్థిని, విద్యార్థులకు అందించాలని ఈ కార్యక్ర మా న్ని ప్రారంభించడం జరిగిందని తెలిపా రు.ఇప్పటికే సుమారు వంద మంది విద్యార్థులు ఈ అవకాశానికి హాజరు అవుతున్నారనీ తెలిపారు. మార్చి 20 వ తేదీ నుండి తరగతులు నిరంత ర ంగా జరుగుతాయి అన్నారు.ఆసక్తి గల విద్యార్థులు 20వ తేది లోపల కళాశా లకు వచ్చి మీ పేర్లను నమోదు చేసుకో వాలని అకడమిక్ డైరెక్టర్ డా. వై. మ ధుసూదన్ రెడ్డి తెలియజే సా రు.కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. లక్ష్మీ దేవి మాట్లాడుతూ కళాశాలలో మొట్ట మొదటి సారిగా క్యాంపస్ రిక్రుట్మెంట్ ట్రైనింగ్‌ను డిగ్రీ విద్యార్థులకు ప్రారం భించామని తెలియజేశారు. ఈ కార్య క్రమం లో ప్రోగ్రామ్ కో -ఆర్డినేటర్ డి.లక్ష్మీ కాంత్ మరియు అధ్యా పకులు, విద్యార్థిని,విద్యార్థులు,తల్లి దం డ్రులు పాల్గొన్నారు.

## 12 నుంచి కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం


కస్తూర్బాగాంధీ పాఠశాల

### ప్రిన్సిపల్ షాహీనా భాను

**వెంకటగిరి మేజర్‌న్యూస్ :**కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు కాలేజీలో ప్రవేశం పొందేందుకు దరఖాసులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ షాహీనా భాను ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రవేశానికి విద్యా ర్థులకు ఉండవలసిన అర్హతలను తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కాలేజీ (కేజీబీవీ) లో 2024.25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దంఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ షాహీనా భాను పేర్కొన్నారు. 6, 11వ తరగతుల ప్రవేశంతో పాటుగా, 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈనెల 12 నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వచ్చని కస్తూర్బా గాంధీ పాఠశాల, కాలేజీ ప్రిన్సిపల్ షాహీనా భాను పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అనాథలు, డ్రాపౌట్స్ (చదువు మానేసిన పిల్లలు) పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని షాహీనా భాను తెలిపారు. అర్హత గల విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందుతుందని ఈ సదవకాశాన్ని అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వెంకటగిరి కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ షాహీనా భాను కోరారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు


పరీక్షలకు హాజరైన విద్యార్థులు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉన్న రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కత్తిర పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నిర్వహించారు. ఈ పరీక్షల్లో 398 మంది పరీక్షలకు హాజరు కావాల్సిందిగా దీంట్లో ఐదు మంది గైర్ హాజంయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నట్లు చీఫ్ శ్రీనివాసులు తెలిపారు. ఈ పరీక్షలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ఆర్కే వి బి పేట, టి కే యం పేట, పాదిరి కుప్పం, డిఎం పురం ఉన్నత పాఠశాల, కేఎం పురం, సీఎస్‌పి కొల్లాగుంట, గంగమాంబాపురం, కత్తిరపల్లి ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. డిపార్ట్మెంట్ అధికారులుగా గురవయ్య, శ్రీనివాసులు, వ్యవహరించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష హాల్లోకి పంపడం జరిగింది.

## అనుమతి లేకుండా హోల్డింగులు పెట్టరాదు

### రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్


అదితిసింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో అనుమతి లేకుండా నగరంలో బ్యానర్లు, పోస్టర్లు, హో ర్డింగులు పెట్టరాదని అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్‌లను, పోస్టర్లు తొలగించామన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్లు నగరంలో పర్యటిస్తూ ఎన్నికల నియమ నిబంధనలు పటిష్ట ంగా అమలు పరిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నిబందనలకు వ్యతిరేకంగా ఎవరైన ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చంద్రబాబును కలిసిన కుప్పం టీడీపీ నేతలు


చంద్రబాబును సన్మానిస్తున్న కుప్పం టీడీపీ నేతలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును విజయవాడలోని ఆయన నివాసంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపీనాథ్, కుప్పం నియోజకవర్గ ముస్లిం విభాగ అధ్యక్షులు జాకీర్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుప్పంలో తాజా రాజకీయ పరిస్థితులను చంద్రబాబుకు వివరించారు. కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేపడుతున్న కార్యక్రమాలను అధినేతకు వివరించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## శ్రీవారి సేవలో ప్రముఖ సినీ నటి అనన్యా నాగళ్ళ

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖ సినీ కథానాయకి అనన్యా నాగళ్ళ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల అనన్యా నాగళ్ళ మీడియాతో మాట్లాడుతూ తంత్రా సినిమా ఘనవిజయం సాధించిందని అన్నారు. స్వామి వారి ఆశీస్సులుతో సినిమా ఘనవిజయం సాధించారన్నారు. శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్., పోటెల్ సినిమాలో నటిస్తున్నట్లు తెలిపారు.

# అవినీతికి పరాకాష్టగా ఏపీపీఎస్సీ

### తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్ ఆరోపణ




మాట్లాడుతున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ కల్పనా కేంద్రంగా కాకుండా ప్రస్తుత అధికార పార్టీకి అండగా నిలిచిందని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్ ఆరోపించారు. ఈ మేరకు వరుణ్ సోమవారం స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఏపీపీఎస్సీ ద్వారా 162 గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టుల భర్తీ కోసం, అప్పటి ప్రభుత్వం 27/ 2018 తో నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. తదనంతరం వైకాపా ప్రభుత్వం అక్రమంగా నియమించుకున్న ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్, కార్యదర్శి పిఎస్ రామాంజనేయులు పోస్టుల భర్తీలో చేతివాటం ప్రదర్శించి, అనర్హులకు పోస్టింగులు ఇచ్చారన్నారు. ఈ విషయంగా టిడిపి ఇదివరకే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో కేసు దాఖలు చేసిందన్నారు. అయితే సంబంధిత కేసు కోర్టులో నడుస్తుండగానే ఏపీపీఎస్సీ ద్వారా దొడ్డిదారిన ఉద్యోగాలు పొందిన అధికారులను నేడు ఎన్నికల విధులకు నియమించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నియమ, నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పథకం ప్రకారం తన సమీప బంధువులను ఏపీపీఎస్సీ బోర్డు సభ్యులుగా నియమించుకొని తనకు లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి స్పందించి సంబంధిత నోటిఫికేషన్ లో ఎంపికైన అధికారుల వివరాలను రాష్ట్ర గవర్నర్ కు నివేదించి, వారిని ఎన్నికల విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కాగా ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేంద్రకుమార్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు సహకార టౌన్ బ్యాంక్ పాలకవర్గం మాజీ డైరెక్టర్ కాంద్ర రమేష్ నాయుడు, టిడిపి నాయకులు కొండ్రాజు కాలువ సునీల్ చౌదరి పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఏపీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



మాట్లాడుతున్న డీప్యూటీ స్పీకర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దర్శించుకున్నారు. ఉదయం విఐపీ విరామ స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంఅందించగా.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల ఏపీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల పోటీకి ముందు శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏపీ ఎన్నికల్లో మరోమారు వైసీపీ పార్టీ గెలిచి సీఎం అవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. జగన్ ను ఎదుర్కోలేక పొత్తులు పెట్టుకొని గుంపులుగా వస్తున్నాయన్నారు. ఒంటరిగా పోటీ చేసి గెలిచిన చరిత్ర చంద్రబాబుకు లేదన్నారు. ఎన్ని పార్టీలు వచ్చిన సీఎం జగన్‌ను ఓడించలేరని ధీమా వ్యక్తం చేశారు. పవన్ కేవలం తాను అసెంబ్లీలో అడుగుపెడితే చాలు అనే పరిస్థితిలో ఉన్నారని స్పష్టం చేశారు. 2014లో అనుభవజ్ఞుడు ఉంటే పరిపాలన సాగుతుందని అప్పట్లో ప్రజలు చంద్రబాబుకు ఓటు వేశారని చంద్రబాబు పాలన చూసి విసుగెత్తిన ప్రజలు వైసీపీకి పట్టం గట్టారని తెలిపారు. విశాఖలో అన్ని విధాలా అభివృద్ధి సాధ్యం కాబట్టే పరిపాలన రాజధాని చేయాలని సంకల్పించారన్నారు. మంచి పరిపాలన కోసం జగన్ ను మరోమారు ప్రజలు గెలిపిస్తారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మాకు ఎలాంటి సంబంధం లేదని జగన్‌ను రాజకీయ అణగతొక్కాలని చూసిన కాంగ్రెస్ పార్టీతో మేము కలిసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. చంద్రబాబుకు మాత్రమే అన్ని సంధలు ఉంటాయనీ ఎద్దేవా చేశారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :-** దొరవారిసత్రం మండల కేంద్రంలో ప్రారంభమైన10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల కేంద్రంలో 300 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అదేవిధంగా ఏకొల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ పరీక్షా కేంద్రంలో 163 మంది పరీక్షలకు హాజం`య్యారు. ప్రారంభ పరీక్ష తెలుగు కావడంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంతో పరీక్షా కేంద్రానికి పిల్లలను హాజరు పరిచారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు, అవాంతరాలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది.కానీ ఎం జె పి గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రానికి నిర్వహకురాలుగా కేటాయించిన ఓ అధికారిని కేంద్రంలో విధులు నిర్వహించిన పోలీసు శాఖ, వైద్య సిబ్బంది, ఇన్విజిలేటర్స్‌లకు కనీసం మంచినీరు, బట్టర్ మిల్క్ వంటివి కళాశాల వారు ఇచ్చిన తీసుకోకూడదని గట్టి కట్టడి చేయడంతో వేసవి తాపంతో కొంత దాహార్తికి గురయ్యామని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం తెలుస్తోంది. ఇన్విజిలేటర్స్, వైద్య సిబ్బంది, మనుషులు కారా, వారికి దాహం వేయగా మూడు గంటల పాటు మంచినీళ్లు కూడా తాగకుండా ఎలా ఉండాలంటూ పరీక్ష కేంద్రంలో ఉన్న సిబ్బంది నుండి ఆరోపణలు వినబడుతున్నాయి. ఈ పరీక్ష కేంద్రాలకు వేసవికాలం కావడంతో విద్యార్థులకు ఆరోగ్య పరంగా ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాలలో ప్రాథమిక వైద్యం అందించేందుకు వైద్య సిబ్బంది ఏఎన్ఎం డోరతి, హెచ్ ఏ సుధాకర్, ఆశలు మంజుల, అన్న పూర్ణ లు హాజరయ్యారు. అంతేకాకుండా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా నాయుడుపేట రూరల్ సీఐ జగన్మోహన్ రావు, దొరవారిసత్రం ఎస్ఐ తిరుమలరావు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాలను స్థానిక తాసిల్దార్ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ గోపిరెడ్డి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

# ఎన్నికల కోడ్ అమలుపై నిరంతర పర్యవేక్షణ అవసరం

### ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ



పరిశీలిస్తున్న కమిషనర్ అరుణ

**చిత్తూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ నగరపాలక అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలుపై కమిషనర్ సోమవారం ఉదయం నగరంలో విస్తృతంగా పర్యటించి తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ లోపల ప్రాంగణాల్లో తనిఖీలు చేసి రాజకీయపరమైన పోస్టర్లు, బ్యానర్లను తొలగింపజేశారు. వివిధ పథకాలు, నేమ్ బోర్డులపై ఉన్న ముఖచిత్రాలపై తెలుపు స్టిక్కర్లు అతికించారు. శిలాఫలకాలను మూసి ఉంచారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణాలు, తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలల్లో తాగునీటి ప్లాంట్ల వద్ద ఉన్న స్టిక్కర్లను తొలగింపజేశారు. ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. నగరంలో ఎక్కడా రాజకీయపరమైన పోస్టర్లు, బ్యానర్లు, స్టిక్కర్లు ఉండరాదని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా ఎక్కడైనా వీటిని ఏర్పాటు చేస్తే తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమలుపై వార్డుల్లో నిరంతరం నిఘా ఉంచాలని, ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రామకృష్ణుడు, ఇన్చార్జి ఎంహెచ్వో చిన్నయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు, మేస్త్రిలు పాల్గొన్నారు.

### అధికారపార్టీ నాయకులకు వర్తించని ఎన్నికల నిబంధనలు



**వెంకటగిరి మేజర్ న్యూస్ ...** ఉమ్మడి నెల్లూరుజిల్లా వెంకటగిరిలో ఎన్నికల నిబంధనలు తూట్లు పొడుస్తున్నారు వైసీపీ నేతలు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా వెంకటగిరి మున్సిపాలిటీ వార్డులో అధికార పార్టీ నేతల బ్యానర్లు, వాల్పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. జాతీయ రహదారి పక్కనే ఉన్న 9వ వార్డు వైసీపీ కౌన్సిలర్ కందాటి కల్యాణి రాజారెడ్డి ఇంటికి సీఎం బ్యానర్లను, వాల్ పోస్టర్లు తొలగించలేదు. ఇవ్వని బహిరంగంగా కనబడుతున్న అధికారులు ఏ మాత్రం పట్టించుకొని మున్సిపాలిటీ అధికారులు. ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉంది. ఈ ఘటన పై ప్రతిపక్ష పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టి కి ఒక రూల్ తమకి ఒక రూల్ అని ప్రశ్నిస్తునారు.

# ప్రతి పేదవాడికి ప్రభుత్వ వైద్య సేవలు

### వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త : డాక్టర్ రశ్మిత

గుడిపాల, మేజర్‌న్యూస్:గుడిపాల మండల కేంద్రంలో పానాటూరు గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు డాక్టర్ రశ్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. సుమారు 97 మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రతి ఒక్కరు మంచినీళ్లు ఎక్కువగా సేవించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత, శాంత కుమారి, భారతి, మనీ మేఘాల, యమునా ప్రియాంక ,104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.



చికిత్సలు చేస్తున్న డా.రశ్మిత

# ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో నరహరి పేట ప్రాథమిక ఉన్నత పాఠశాల, బొమ్మసముద్రం ప్రాథమిక ఉన్నత పాఠశాల ,కమ్మ తిమ్మపల్లి పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగింది. పరీక్ష సమయం కన్నా ముందే విద్యార్థులు పరీక్ష హాలు హాజరయ్యారు. విద్యార్థులను పోలీస్ సిబ్బంది వారు తనిఖీలు నిర్వహించి పరీక్ష హాలకు పంపడం జరిగింది. ఎండ తీవ్రత వల్ల పరీక్ష నిర్వహించే గదులలో త్రాగునీటి వసతిని ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయడం జరిగిందని చీఫ్ సూపర్ రెండింటి విజయ్ కుమారి తెలిపారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్విలేజేటర్ సహాయంతో పరీక్షల ప్రశాంతంగా నిర్వహించామని చీఫ్ సూపరింటెండెంట్ విజయ కుమారి తెలిపారు. మండలంలోని మొత్తం విద్యార్థులు 309 మంది పరీక్షకు హాజరవడం జరిగిందని ఆమె తెలిపారు.మహిళ పోలీస్ పావణి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులను తనిఖీ చేస్తున్న దృశ్యం

# అసోసియేషన్ అభివృద్ధికి సహకారం అందించండి

### డిపిటిఓకు జై భీమ్ అసోసియేషన్ నేతల విజ్ఞప్తి



వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తమ అసోసియేషన్ అభివృద్ధి కోసం తగిన సహాయ సహకారాలు అందించాలని ఏపీఎస్ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) తిమ్మాడి చెంగల్ రెడ్డికి జై భీమ్ అసోసియేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. నూతనంగా జై భీమ్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అనంతరం అసోసియేషన్ కు చెందిన నేతలు సోమవారం డిపిటిఓను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి విజ్ఞప్తికి డిపిటిఓ చెంగల్రెడ్డి సానుకూలంగా స్పందించి,ఖచ్చితంగా తన సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కేఎం.స్వామి, ప్రధాన సలహాదారుడు ఏసీ.రంగయ్య,అధ్యక్షుడు ఎంబీఎస్.మణ్యం, ఉపాధ్యక్షుడు ప.చలపతి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# పరిశోధకులు నూతన విషయాలపై దృష్టి సారించాలి

## ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నూతనంగా పరిశోధనలో చేరిన విద్యార్థులు తమ పరిశోధన అంశాలతో పాటు ఇతర పరిస్థితులపై అవగాహనతో పూర్తిస్థాయిలో నూతన విషయాలను శోధించేందుకు తమ సమయాన్ని పూర్తిగా కేటాయించాలని రిజిస్ట్రార్ ఆచార్య ఓయండి హుస్సేన్ పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య పద్మనాభం, ఆచార్య పద్మనాభం ఆచార్య శ్యాంమోహన్ డేవిడ్ రాజు ల ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలోని 216 ఆర్థిక శాస్త్రం గ్యాలరీలో సోమవారం నూతన పరిశోధకులకు రీసెర్చ్ మెథడాలజీ పై అవగాహన కార్యక్రమాన్ని వారం రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్వియూ రిజిస్ట్రార్ ఆచార్య ఒఎమ్డి హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధన పట్ల ప్రత్యేకమైన ఆసక్తిని, అభిరుచిని పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులు సరికొత్త విషయాలు పరిశోధన అంశాలపై జిజ్ఞాసతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య శ్యామ్ మోహన్ డేవిడ్ రాజు మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు పరిశోధన అంశాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకునేందుకు పరిశోధనలు తమ చాతుర్యాన్ని ప్రదర్శించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు పాల్గొన్నారు.

# వేలంపాటలో బోయకొండ గంగమ్మ ఆలయానికి రూ. 2.09 కోట్లు ఆదాయం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో సోమవారం నిర్వహించిన వేలంపాట ద్వారా గంగమ్మకు రూ 2.09. 38,000లు ఆదాయంగా సమకూరినట్లు ఈవో చంద్రమౌళి తెలిపారు. సోమవారం కొండపై చైర్మన్ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. దేవస్థానం పంచాయతీలకు చెందిన టోల్గేట్ ను సంవత్సర కాలం పాటు నిర్వహించుకొనే హక్కును భవాని నగర్‌కు చెందిన రఘుపతి



నాయుడు రూ.65 లక్షలకు హెచ్చుగా పాడి దక్కించుకున్నారు. పెద్ద భోగం చిన్న భోగం సేకరించుకునే హక్కును 82.03 లక్షలకు భవాని నగర్ లడ్డూరమణ, తలనీలాలు సేకరించుకునే హక్కును 38.10 లక్షలకు కొలింపల్లి గంగిరెడ్డి, కొండ కింద క్యాంటీన్ ఐస్ క్రీములు కూల్ డ్రింక్స్ విక్రయించుకునే హక్కును రూ .6.01 లక్షలకు గంగాపురం డిష్ సూరి, కోళ్లు విక్రయించుకునే హక్కును రూ.6.43 లక్షలకు ప్రసాద్, పాదరక్షలు భద్రపరచుకునే హక్కును 4.76 లక్షల కు గౌతం, కొబ్బరిచిప్పలు సేకరించుకునే హక్కును 7.05 లక్షలకు డి నరసింహులు హెచ్చుగాపాడి దక్కించుకున్నారన్నారు ఫిబ్రవరి 7న వివిధ వనరులకు నిర్వహించిన వేలం పాటల్లో రూ .2.28.7000లు 8న నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ.1.01.13000లు నేటితో మొత్తం రూ.5,39,21000లు దేవస్థానానికి ఆదాయం సమకూరిందన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అర్చక అధికార సిబ్బంది వేలంపాటల్లో పాల్గొన్నారు.

# వైష్ణవీమాత దేవాలయాన్ని సందర్శించిన అఘోరాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పుదిపట్లలోని వైష్ణవి మాత ఆలయాన్ని మధ్యప్రదేశ్‌కు చెందిన అఘోరాలు సందర్శించారు: సోమవారం అమ్మవారి దర్శనార్థం వచ్చిన వారిని ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్‌రెడ్డి ప్రధాన అర్చకురాలు శ్రావణిలు సాదరంగా ఆహ్వానించి వైష్ణవీమాత దర్శన భాగ్యం కల్పించారు. మహాశక్తి స్వరూపిణి అయిన వైష్ణవి మాత స్వయంభుగా వెలసిన కారణంగా దేవత ఆలయంలో మహిమలు ఉంటాయని అఘోరాలు విశేష పూజలు నిర్వహించారు అనంతరం పంచలింగాల ఆలయాన్ని సందర్శించారు.



# 21న జిల్లాలో ప్రిసైడింగ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

## - కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ



**తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్:** మార్చి 21వ తేదీన తిరుపతి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు ఉదయం 9:30 గంటలకు ప్రారంభం అవుతుందని, మధ్యాహ్నం శిక్షణా తరగతులు 2:30 గంటలకు ప్రారంభమవుతాయని ఈ శిక్షణ తరగతులకు ఎన్నికల విధులు కేటాయించబడిన పీఓలు, ఎపిఓలు తప్పకుండా హాజరు కావాలని లేనిచో ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి జారీచేసిన నియామక పత్రాల ఆధారంగా ఉదయం సెషన్ ఉన్నవారు ఉదయం 9:30కు, మధ్యాహ్నం సెషన్ ఉన్నవారు మధ్యాహ్నం 2:30 గంటలకు హాజరు కావలసి ఉంటుంది. చంద్రగిరి నియోజకవర్గంలోని ఉద్యోగులు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ నందు, తిరుపతి నియోజక వర్గంలోని ఉద్యోగులు ఇందిరా మైదానం ఎదురుగా తుడా ప్రాంగణంలో ఉన్న కచ్చపి ఆడిటోరియం నందు, గూడూరు నియోజకవర్గంలోని ఉద్యోగులు గూడూరులోని దువ్వూరు రమణమ్మ ఉమెన్స్ కాలేజీ, నగరి నియోజకవర్గంలోని ఉద్యోగులు పుత్తూరు, వడమాలపేట మండలం వారు KKC హోమియోపతి మెడికల్ కాలేజ్ పుత్తూరు నందు హాజరు కావలెను. అలాగే సత్యవేడు నియోజకవర్గంలోని ఉద్యోగులు సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజి, సత్యవేడు నందు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఉద్యోగులు స్కిట్ కాలేజీ నందు శిక్షణా తరగతులు నిర్వహించ బడును. అదేవిధంగా సూళ్లూరుపేటని యోజకవర్గంలోని ఉద్యోగులు విఎస్ శివలింగం చెట్టియార్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, సూళ్లూరుపేట నందు, వెంకటగిరి నియోజకవర్గంలోని ఉద్యోగులు ఉషోదయ డిగ్రీ కాలేజ్ వెంకటగిరి నందు హాజరు కావలయును. పై కేంద్రాలలో ఉదయం సెషన్ వారు ఉదయం 9:30కు, మధ్యాహ్నం సెషన్ వారు మధ్యాహ్నం 2.30 గంటలకు తప్పనిసరిగా శిక్షణ తరగతులకు హాజరుకావాలని, ఎవరికీ గాని ఈ ఎన్నికల విధుల నుంచి మినహాయింపు లేదని, శిక్షణా తరగతులు హాజరుకాని వారిపైన ఎన్నికల సంఘం వారి నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతుందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# చెక్‌పోస్ట్ తనిఖీ చేసిన డీఎస్పీ

**గుడిపాల, మేనేజర్‌న్యూస్:** గుడిపాల-తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ కేంద్రాన్ని ఆకస్మికంగా డిఎస్పి రాజగోపాల్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల భాగంగా ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో సరిహద్దు ప్రాంతాలలో



రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్‌పి రాజగోపాల్‌రెడ్డి

తనఖీకేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం రాత్రి సుమారు 8.30గంటలకు డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి ఎస్ఐ శ్రీనివాసులుతో కలిసి తనఖీకేంద్రాన్ని పరిశీలించారు. సందర్భంగా డిఎస్పి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు . సరిహద్దు ప్రాంతాల నుండి ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయాలని సూచించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా డబ్బులు తీసుకెళ్తే అటువంటి ధనమును సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. మధ్యము బాటలతో పట్టుబడితే అటువంటి వారిపై కేసుల నమోదు చేయాలని ఎస్ఐ శ్రీనివాసరావుకి సూచించారు. చెక్ పోస్ట్ వద్ద రికార్డులను పరిశీలించారు. నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజగోపాల్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల వ్యతిరేక పార్టీ తెలుగుదేశం

- ఆ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రావూరి ఈశ్వరరావు ఆరోపణ
- టీడీపీకి ఈశ్వరరావు రాజీనామా
- వైఎస్ఆర్ చేతుల మీదుగా వైకాపా తీర్థం పుచ్చుకున్న రావూరి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బీసీల వ్యతిరేక పార్టీ తెలుగుదేశం అని, ఆ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రావూరి ఈశ్వరరావు ఆరోపించారు. సోమవారం మధ్యాహ్నం చిత్తూరు నగరం గురునగర్ కాలనీలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తన సొంత నిధులను వెచ్చించి, తన వంతుగా అవిరామ కృషి చేశానని తెలిపారు. ఆ పార్టీలో బీసీలకు సముచిత స్థానం లేదని, కేవలం బీసీలను అనగదొక్కేందుకు మాత్రమే తెలుగుదేశం పార్టీ ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తనను ఆహ్వానించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశిస్తే శక్తి వంచన లేకుండా ఆ పార్టీకి సేవలు చేశానని తెలిపారు. ఈ క్రమంలో 2004 వ సంవత్సరంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన మనోహర్ విజయంలో తాను కీలక పాత్ర పోషించానని పేర్కొన్నారు. అయితే తదనంతరం అగ్రవర్ణాలకు చెందిన కొంత మంది కరుడుగట్టిన టిడిపి నాయకులు తనను హేళన చేస్తూ అవమానకరంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ నాయకుడిగా తనను గౌరవించకపోగా తన కుటుంబాన్ని వీధిలోకి లాగారన్నారు. తన ఆస్తులను జప్తు చేసే విధంగా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు మాత్రమే తెలుగుదేశం పార్టీ బీసీ పార్టీ అని, బీసీలకు ఆ పార్టీ ఇప్పటివరకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో పాటు ఆ పార్టీని నమ్ముకుని తాను వీధిలో పడ్డానని కన్నీటి పర్యంతమయ్యారు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సింహం లాంటివారని, ఆయన చేస్తున్న అభివృద్ధి తనకు బాగా నచ్చిందన్నారు. ఏది ఏమైనప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, ఆ పార్టీ చిత్తూరు పార్లమెంటు, చిత్తూరు అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి



వైకాపా కండువా కప్పి పార్టీలోకి స్వాగతిస్తున్న చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ విజయానందరెడ్డి

చేస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన బీసీ నేత రావూరి ఈశ్వరరావుకు వైఎస్ఆర్సిపి చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి విజయానందరెడ్డి తన అనుచరులతో కలిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన రావూరి ఈశ్వరరావు మద్దతు కోరడంతో పాటు, తన విజయానికి పాటుపడాలన్నారు. రావూరి ఈశ్వరరావు సామాజిక కార్యకర్తలందరికీ ఆదర్శమని కొనియాడారు. తన సొంత నిధులతో పేదలకు పింఛను, బియ్యం ఇచ్చిన ఘనత రావూరి ఈశ్వరరావుకు దక్కిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ధార్మిక రత్న బిరుదు గ్రహీత రావూరి ఈశ్వరరావు సేవలను తమ పార్టీ వినియోగించుకుంటుందని పేర్కొన్నారు. కాగా ఈ సమావేశంలో చిత్తూరు నగర మేయర్ ఆముద, డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పురుషోత్తమరెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్, కార్పొరేటర్ జ్ఞానజగదీష్, చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి, చిత్తూరు టౌన్ బ్యాంక్ చైర్మన్ రామ్ గణేష్, చిత్తూరు నగర వైకాపా నాయకులు కట్టమంచి శేఖర్, కుమార స్వామిరెడ్డి, అన్బు, శిరీష్ కుమార్ రెడ్డి, తనంపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్నం రాజారెడ్డి, కృష్ణాపురం వై రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ మహిళల ఆత్మీయ సమావేశం

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం అనంతాపురం పంచాయతీ జంగాలపల్లి గ్రామ సమీపంలోని శివాలయం నందు సోమవారం టీడీపీ నాయకురాలు చిత్తూరు టీడీపీ, జనసేన, బీజెపిల ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ సతీమణి ప్రతిమ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆమె స్థానిక మహిళలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ చిత్తూరు టీడీపీ ఎమ్మెల్యేగా గురజాల జగన్‌మోహన్‌ను గెలిపించేందుకు మనమందరం కలసికట్టుగా పనిచేయాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైవి. రాజేశ్వరి, కార్జాల అరుణ, రాణి ఉదయ్, పుష్ప, వరలక్ష్మి, రేవతి, మరియు చిత్తూరు రూరల్ మండలం ముఖ్య నాయకులు, జయచంద్ర నాయుడు, శశికర్ బాబు, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, రఘు, చిట్టి, ప్రకాశ్ నాయుడు, ప్రిన్స్, మైకేల్, లువియా, హనుమంతనాయుడు, బాబు.ప్రియాంక. విజయ్. రెడ్డెప్ప, రవి, శాద్రక్ మోహన్.బేబీ. ద్వారక, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో అండగా నిలబడండి: అరణి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అండగా నిలిచి ఆదరించాలని తిరుచానూరు మాజీ సర్పంచ్ సి ఆర్ రాజన్‌ను అరణి శ్రీనివాసులు కోరారు. తిరుపతి ప్రచారంలో భాగంగా సోమవారం జనసేన, టీడీపీ, బీజేపీ, ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్ సిఆర్ రాజన్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 44వ వార్డుకు చెందిన కువైట్ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే అక్కడే ఉన్న కొందరు నాయకులు జనసేన పార్టీలో చేరారు. వీరికి జిల్లా అధ్యక్షులు పార్టీ కండువాను వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి ఆనంద్, బాటసారి, నగర కార్యదర్సులు కిరణ్ కుమార్, మనోజ్ కుమార్, గౌస్ బాషా జనసైనికులు మోహిత్, బాలాజీ, నాని ఉన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సోమవారం ప్రారంభం అయ్యాయి. ఇక్కడ రెండు సెంటర్లలో రెగ్యులర్ విద్యార్థులు 490 మంది, సప్లిమెంటరీ విద్యార్థులు 16 మొత్తం 506 మంది హాజరయ్యారు. మండలంలోని చారాల, పుదిపట్ల, మర్రిమాకులపల్లి, మేకలచిన్నే పల్లి, కాటిపేరి, పరికిదొన, దాదేపల్లి, విజయవాణి, స్థానిక హై స్కూల్ పిల్లలు అందరూ స్థానిక జెడ్పీ హై స్కూల్‌లో పరీక్షలు రాస్తున్నారు. ఈ పరీ క్షలు పటిష్ట భద్రతా ఏర్పాట్లు మధ్య అన్ని మౌలిక సదుపాయాల కల్పనతో నిర్వహిస్తున్నామని ఎంఈవో కేశవరెడ్డి తెలిపారు.

## ఎస్సై రాజా కుళ్లాయప్పకు ఘనంగా సన్మానం

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** నూతనంగా పదవి బాధ్యత చెప్పిన వెదురుకుప్పం ఎస్ఆర్ పురం ఎస్సైలను నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు సన్మానించారు. సోమవారం చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఆర్‌పురం ఎస్సై రాజా కుళ్లాయప్ప వెదురుకుప్పం ఎస్సై వెంకటేశ్వర్లును నేషనల్ ఉమెన్స్ రైట్స్ అధ్యక్షులు గజేంద్ర, సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నేషనల్ ఉమెన్స్ రైట్స్ అధ్యక్షుడు గజేంద్ర మాట్లాడుతూ మా దృష్టికి ఏదైనా ప్రజల సమస్యలు వచ్చిన వెను వెంటనే మా నేషనల్ హ్యూమన్ రైట్స్ బృందం అధికారుల సహకారంతో వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి నేషనల్ వుమెన్ రైట్స్ ఉపాధ్యక్షులు ఢిల్లీ బాబు, నేషనల్ కన్వీనర్ చంద్రశేఖర్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ శాంతి కుమార్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ రాజేష్ మండల్ డైరెక్టర్ గోవిందరాజులు నగిరి మండల వైస్ ప్రెసిడెంట్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ రాజకుళ్లాయప్పని సన్మానిస్తున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు

# అధ్యాపకుల సమస్యలు పరిష్కరించండి

- యూజీసీ కార్యదర్శికి ఏ.బి.ఆర్.ఎస్.యం వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఎయిడెడె, డిగ్రీ కళాశాలలు ఉన్నత విద్యాసంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహాసంఘ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కార్యదర్శి ప్రొఫెసర్ మనీష్ జోషి ను కలసి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని వినతి అందజేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో సుమారు 5 వేలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల 3 వేలు ఖాళీలు ఉన్నాయని, వెంటనే ఖాళీల భర్తీ చేసే విధంగా మార్గదర్శకతలను విడుదల చేయాలని కోరారు. ఉన్నత విద్యాసంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులకు యూజీసీ మేజర్ రీసర్చ్ ప్రాజెక్ట్ మంజూరు చేసే విధంగా నోటిఫికేషన్ జారీ చేయాలని, రాష్ట్ర విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పరిశోధక విద్యార్థులకు కూడా ప్రధాన మంత్రి పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్‌ను మంజూరు చేయాలని, విశ్వవిద్యాలయాలలో అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, జాతీయ విద్యా విధానాన్ని పటిష్టంగా అమలు చేసే దానికి సరైన మార్గదర్శకాలు విడుదల చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు అందరికీ కూడా జాతీయ విద్యా విధానంపై సింగిల్ మేజర్ సబ్జెక్టు పైన తగినంత శిక్షణ ఇవ్వాలని కోరారు. వీటిపై సానుకూలంగా స్పందించిన యుజిసి కార్యదర్శి ప్రొఫెసర్ మనీష్ జోషి మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యలపై యూజీసీ చైర్మన్, ఇతర అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని, నూతన జాతీయ విద్యా విధానం, ఇండియన్ నాలెడ్జి సిస్టం పైన అవగాహన కల్పించే దానికి దేశంలో అధ్యాపకులు అందరికీ కూడా తగిన శిక్షణను ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బుల్ టీ దాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ రమేష్, మహేంద్ర, మనోజ్ పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు అలసత్వం వీడాలి

**కోట, మేజర్‌న్యూస్:** రెవెన్యూ అధికారులు పేదలకు న్యాయం చేయడంలో అలసత్వం వహిస్తున్నారని పెద్దలకు న్యాయం చేయడంలో చూపించే శ్రద్ధ బలహీనవర్గాలైన ఎస్సీ, ఎస్టీ వర్గాలపై చూపడం లేదని తిరుపతి జిల్లా బీఎస్పీ ఇంచార్జ్ చోడవరం అహింస ఆరోపించారు. చెందోడు గ్రామానికి చెందిన కొంతమంది ఎస్సీ, ఎస్టీ మహిళలు భూ సమస్యపై సోమవారం కోట తహశీల్దార్ నాగరాజా రావుకు వినతి పత్రం సమర్పించారు. చందోడు పంచాయితీలో సర్వే నంబర్ 82/1 లో తమకు రెండు ఎకరాల 50 సెంట్లు భూమి రెవెన్యూ రికార్డులలో నమోదయ్ మా అధీనంలో ఉంది. ఈ భూమిని విద్యానగర్‌కు చెందిన ఒక భూస్వామి మా భూమిని కబ్జా చేయడానికి పలు రకాలుగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మేము పంట వేస్తే దౌర్జన్యంగా పంటను స్వాధీనం చేసుకొని మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఎలాగైనా మా పొలమును తన పొలంలో కలిపేసుకోవాలనే దురుద్దేశంతో మమ్మలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. ఈ విషయమై పలు మార్లు కలెక్టర్‌కు, ఆర్డీవోకు, తహసిల్దార్‌కు అర్జీల రూపంలో తెలియపరిచామన్నారు. అయితే రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్య ధోరణి కారణంగా మాకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు మా భూములకు హద్దులు చూపించి మా సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గూడూరు నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు అన్నం మల్లికార్జున్, మహిళల అధికారులు సుశీలమ్మ, భూదేవమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ కార్యకర్తపై దాడి



గాయపడిన టీడీపీ కార్యకర్త నవీన్‌ను పరామర్శిస్తున్న టీడీపీ, జనసేన, బిజెపిల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్, తదితరులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక మురుకంబట్టుకు చెందిన 50వ డివిజన్ టీడీపీ కార్యకర్త నవీన్ పై స్థానిక డివిజన్ కు చెందిన వైకాపా నాయకుని అనుచరులు సోమవారం మధ్యాహ్నం దాడి చేశారని స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన టీడీపీ కార్యకర్తను స్థానికులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న టీడీపీ,జన సేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని బాధితుని పరామర్శించి, తాము అండగా ఉంటామని భయపడవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆదివారం నగరం లోని 50వ డివిజన్ కు చెందిన మురకంబట్టు నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో 50 డివిజన్కు చెందిన వైకాపా పార్టీ కార్యకర్త నవీన్ ఆ పార్టీని వీడి తన అనుచరులతో టీడీపీ పార్టీలో చేరారని ప్రలోభాలు పెడితే లొంగక పోవడంతో దాడికి పాల్పడడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు గెలుపుకు ప్రయత్నాలు చేయలే కానీ, ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ సంఘటన పై రాష్ట్ర ఎన్నికల సంఘానికి, జిల్లా ఎస్పీకి, డీఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. బాధితుని పరామర్శించడానికి మాజీ ఏం ఎల్ సి దొరబాబు , మాజీ ఎమ్మెల్యే సికే. బాబు,మాజీ ఎమ్మెల్యే ఏ.ఎస్.మనోహర్ , మాజీ జెడటిసిగీ ర్వాణి చంద్ర ప్రకాష్, మాజీ మేయర్ కటారి హేమలత, మాజీ కార్పొరేటర్ వసంత్ కుమార్ ఇతర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత మధ్య పరీక్షల నిర్వహణ

**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పరిధిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకొని ఎలాంటి అవకతవకులు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీ క్షలు రాసేందుకు చర్యలు చేపట్టినట్టు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. సోమల పెద్ద ఉప్పరపల్లి కందూరు పరీక్ష కేంద్రాలకు పోలీసు సిబ్బందిని కేటాయించి విద్యార్థులు పరీక్ష హాల్లోకి వెళ్లేటప్పుడు క్షుణ్ణంగా వారిని తనిఖీ చేసి ధైర్యంగా పరీక్ష రాయాలని వారికి భరోసా ఇచ్చినట్టు ఎస్ఐ తెలిపారు.



### 12వ వార్డ్ ఇన్చార్జిగా ఆర్ఆర్ కిషోర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ బలోపేతం కోసం నగర పరిధిలోని వివిధ వార్డులకు ఇన్చార్జిలను అధ్యక్షులను నియమించారు. ఇందులో భాగంగా జనసేన 12వ వార్డు ఇన్చార్జిగా ఆర్ఆర్ కిషోర్ ను జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ నియమించారు. ఈ సందర్భంగా అతను నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్‌రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాను నైనికల్లో జనసేన అభ్యర్థి విజయంకోసం కృషి చేస్తానన్నారు.

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం కుప్పం మండల పరిధిలోని చందం పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. వారం రోజులు పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల చైర్మన్ బీసీ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా చందం సర్పంచ్ కుమారు స్వామి మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చందం పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందమని అన్నారు. కొత్తఇండ్లు ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి గ్రామస్తులు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈవో ఎన్ .సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ భాస్కరన్, ఎన్ఎస్ఎస్ అధికారులు జే. మాధవన్, జి గంగాధరం గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీనివాసులు మృతికి జనసేన నాయకుల సంతాపం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** స్థానిక టిపి వీధి చెందిన శ్రీనివాసులు పూల వ్యాపారం చేస్తున్న అనారోగ్యంతో మృతి చెందడంతో మృతి దేహానికి గంగాధర్ నెల్లూరు జనసేన పార్టీ నాయకుడు యుగంధర్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, మండల ఉపాధ్యక్షులు విజయ్, మండల బూత్ కన్వీనర్ మండి సురేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురళి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, శేఖర్, పాల్గొన్నారు.

# అడవిని వదిలి జనారణ్యంలోకి దుప్పి



**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెందోడు గ్రామంలో వేసవి తాపానికి గురై అడవిని వదిలి జనారణ్యంలోకి దుప్పి ప్రవేశించింది. వీధి కుక్కలు దుప్పి వెంట పడడంతో భయభ్రాంతులకు గురై గ్రామంలో కొంతసేపు హల్చల్ చేసింది. గ్రామస్తులు చాకచక్యంతో పట్టుకొని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. దుప్పని స్వాధీనం చేసుకున్న అటవీ శాఖ అధికారులు దుప్పికి ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం అటవీ ప్రాంతంలో విడిచిపెడతామని తెలిపారు. వేసవికాలంలో చిట్టేడు, కేశవరం, చెందోడు అటవీ ప్రాంతాలలో నీటి కొరతతో అటవీ జంతువులు జనారణ్యంలోకి రావడం పరిపాటిగా మారింది. అటవీ జంతువుల దాహార్తిని తీర్చడానికి అటవీ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడులో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పట్టణంలోని బాలుర గురుకుల పాఠశాల కేంద్రంలో 244 మంది విద్యార్థులు గాను 241 మంది పరీక్షలకు హాజరైనట్టు సంబంధిత పరీక్షల ప్రధాన అధికారి మారయ్య, డిపార్ట్మెంట్ అధికారి రమేష్ పేర్కొన్నారు. ఇక్కడ 10 గదులలో విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగింది. అలాగే ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో 195 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఏడు మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్టు సంబంధిత పరీక్షల పర్యవేక్షణ ప్రధాన అధికారిని విమల, డిపార్ట్మెంట్ అధికారి హరినాథ్ వెల్లడించారు. అలాగే బాలికల గురుకుల పాఠశాలలో 212 మంది విద్యార్థులుగాను 211 మంది పరీక్షలకు హాజరైనట్టు పరీక్షల ప్రధాన అధికారి మునిసుబ్రమణ్యం, డిపార్ట్మెంట్ అధికారి కుమార్ చెప్పారు. ఈ నేపథ్యంలో తొలి రోజు తెలుగు, తమిళం పరీక్షలను విద్యార్థులు రాశారు. ఉదయం 8-45 గంటలకు విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవడంతో సంబంధిత పోలీసులు తనిఖీలు నిర్వహించి పరీక్షా కేంద్రం లోపలకి పంపించారు. ఈ క్రమంలో విద్యార్థులకు అవసరమైన తాగునీటి వసతిని, వైద్య సదుపాయాన్ని కల్పించడం జరిగింది. కాగా పట్టణంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న మూడు కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్ఐ వీరాంజనేయులు తమ సిబ్బందితో పరీక్షా కేంద్రాలను సందర్శించి మాస్ కాపింగుకు తావు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

# ఆటో బోల్తా-ఏడుగురుకి గాయాలు

## - ఒకరి పరిస్థితి విషమం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి- మదనపల్లి జాతీయ రహదారి భాకరాపేట ఘాట్‌లో ఆటో ఐదు అడుగుల లోతులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురుకి గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట ఘాట్ నందు ఓ ఆటో బోల్తా పడటంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక కుటుంబానికి చెందిన ఏడుగురుకి తీవ్ర గాయాలయ్యాయి. బీ కొత్తకోట మండల కేంద్రంలో నివాసముంటున్న సురేష్ దివ్యాంగుడు. ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో తిరుపతికి వస్తుండగా భాకరాపేట ఘాట్ లోకి వచ్చేసరికి ఆటో డ్రైవర్ రెడ్డి రామ్ కునుకు తీయడంతో ఆటో ఐదడుగుల లోయలో పడింది. ఈ ఘటనలో సురేష్, రెడ్డి రామ్, చిన్న పాపమ్మ, మాధవి, మరో ముగ్గురు గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు 108 వాహన అవతార చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. దివ్యాంగుడు సురేష్ పరిస్థితి విషమంగా ఉంది. భాకరాపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







# కోనేటి ఆదిమూలం టీడీపీ అభ్యర్థిత్వంపై ఆగని నిరసనల హోరు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం అభ్యర్థిత్వంపై నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల నిరసన హోరు మిన్నంటుతుంది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఆదిమూలం ఐదేళ్లు పాటు స్థానిక తెలుగు తమ్ములపై చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు మరిచిపోయి ఆయనతో కలిసి ఎలా పని చేయాలని మండిపడుతున్నారు. సత్యవేడు టిడిపి అభ్యర్థిగా ఆదిమూలం పేరును అధిష్టానం ఖరారు చేసినప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రతిరోజు తెలుగు తమ్ముళ్లు నిరసనలు చేస్తూ అభ్యర్థి మార్పు విషయాన్ని ఒకసారి పరిశీలించాలని కోరుతూ తెలుగు తమ్ముళ్లు అధిష్టానానికి తమ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం సత్యవేడులోని బేరిశెట్టి కల్యాణ మండపంలో టిడిపి నాయకులు సమావేశమై అధిష్టానం తీరుపై నిరసన గళం వినిపించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఆదిమూలం టిడిపిని టార్గెట్ చేసుకొని నియోజకవర్గంలో టిడిపి పార్టీ లేకుండా చేయాలని కంకణం కట్టుకుని కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి, మానసికక్షోభకు గురి చేసిన విషయాన్ని మర్చిపోలేమన్నారు. నియోజకవర్గంలో టిడిపి నామరూపాలు లేకుండా చేయాలని కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా నామినేషన్లు వేసిన అభ్యర్థులకు భయభ్రాంతులకు గురిచేసి, ఆదిమూలం పాల్పడిన అరాచక వైనం టిడిపి కార్యకర్తలు మదిలో మెదలాడుతున్నట్టు గుర్తు చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకొని టిడిపి కార్యకర్తలను అనుక్షణం ఆయన వెంటాడి వెంటాడి అక్రమ కేసులతో హింసించి తమ కుటుంబాలలో అశాంతి నెలకొల్పారని వాపోయారు. వైసీపీలో చెత్తగా మారిన ఆదిమూలం టిడిపిలో బంగారంగా ఎలా మారారని నియోజకవర్గంలో ప్రజలు ఎదురు తిరిగి తమను ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నామని వాపోయారు. ఐదేళ్లు టిడిపి జెండాలు పట్టుకున్న కార్యకర్తల కుటుంబాలను హింసించిన ఆదిమూలంకు మద్దతుగా ఇప్పుడు ఎలా పని చేస్తారని తమ ఇళ్లల్లో ఆడవాళ్లు, పిల్లలు కూడా అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆవేదనను అధిష్టానం దృష్టిలో ఉంచుకుని ఆదిమూలను తప్పించి మరో కొత్త వ్యక్తికి ఇక్కడ అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. లేదని ఆది మూలంనే కొనసాగిస్తే ఇక్కడ కార్యకర్తలు ఎవరు పనిచేసే స్థితిలో లేర న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వరయ్య, రాధాకృష్ణ, పరుచూరి శివకుమార్, పరంధామయ్య, శివయ్య శెట్టి, అమాస రెడ్డి, ధనశేఖర్, వినాయకం, దేవేంద్రన్, వెంకటేశులు, సుబ్రహ్మణ్యం, సంతోష్ కుమార్, శివయ్య నాయుడు, మోహన్, హేమభూషణం రెడ్డి, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పీహెచ్డీకి దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యుజిసి, జేఆర్ఎఫ్/సిఎస్ఐఆర్, జేఆర్ఎఫ్ అర్హత పొందిన వారు పీహెచ్డీ చేరవలసిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్వీ యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ద్వారా దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఓ ఎండి హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ను సంప్రదించాలని కోరారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

## - 13 మంది విద్యార్థులు గైర్హాజర్

**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. 344 మంది పరీక్షకు హాజరు కాగా 13 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు ఎంఈఓ శివరత్నమ్మ తెలిపారు. కందూరు పరీక్ష కేంద్రం నందు ఒక విద్యార్థి, సోమల ఉన్నత పాఠశాల కేంద్రం నందు నలుగురు విద్యార్థులు, పెద్ద ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం నందు ఎనిమిది మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు తెలిపారు. 357 మంది విద్యార్థులకు గాను 344 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అధికారులు తెలిపారు.

# వైసీపీ గెలుపునకు సమష్టిగా కృషి చేయాలి

**సోమల, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా సమష్టిగా కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సూచించారు. సోమవారం డాక్టర్ వెంకటేశ్వరరావు కోళ్ల ఫాం వద్ద మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, వారికి అందిన లబ్ధిని వివరిస్తూ విజయమే లక్ష్యంగా ప్రచారం ముమ్మరం చేస్తూ, ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. వైసీపీ తరపున పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి మండలం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కష్ట పడి చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు గంగాధరం రాయల్, నాగభూషణం రెడ్డి, జెట్పీటీసీ కుసుమ మోహన్, ఎంపీపీ ఈశ్వరయ్య ,వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, ఏఎంసీ చైర్మన్ అరుణ నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ డా.వెంకటేశ్వరరావు, సీనియర్ నేతలు వేముల హరినాథ, శీలంభాస్కర్, రమణయ్య, వరదం రమణ, శ్రీరాములు, పీఎల్ఆర్ రాజారెడ్డి, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు నడిగడ్డ వెంకటరమణ, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరూ తమ ఓటు వినియోగించుకోవాలి : కలెక్టర్

**- స్వీప్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ**

**- ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి విలువనివ్వాలి : జేసీ ధ్యానచంద్ర**




**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా ప్రతి ఒకరికి అవగాహన కల్పించేలా సోమవారం తిరుపతి పట్టణంలో నిర్వహించిన స్వీప్ అవగాహనా కార్యక్రమ ర్యాలీని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి లక్ష్మి శ, జిల్లా జాయింట్ కలెక్టర్ హెచ్.ఎం ధ్యాన చంద్ర , నగర పాలక కమిషనర్ అదితి సింగ్ జిల్లా అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా ముఖ్యంగా స్వీప్ యాక్టివిటీ (సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్) ఓటరుకు అవగాహన పెంచి ఓటు వేయడానికి ఎవరైతే సిద్ధంగా ఉన్నారో వారు వారి ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుని ఓటింగ్ శాతాన్ని పెంచాలని అన్నారు. ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య పండుగ అని, ప్రతి ఒక్కరూ ఈ పండుగలో పాల్గొనాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పించేలా స్వీప్ కార్యక్రమాలను తిరుపతిలో చేపట్టడం జరిగిందని అన్నారు ఇదే విధంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా స్వీప్ యాక్టివిటీని అధికారులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు వారి ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని అన్నారు. ఈసారి ఎలక్షన్ కమిషన్ ఇచ్చినటువంటి లోగో " ఎన్నికల పర్వం దేశం యొక్క గర్వం" అనే నినాదంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు ఎలక్షన్ కమిషన్ కల్పించిందని, వికలాంగులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని సదుపాయాలను కల్పించిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా వారి పోలింగ్ బూత్ లను తెలుసుకునే సదుపాయం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ సదుపాయాలను మరియు ఓటర్లను ఉత్తేజపరచడానికి స్వీప్ యాక్టివిటిని చేపట్టడం జరిగిందని మీడియా మిత్రులు అందరూ సహకరించి ప్రజలకి ఈ యొక్క సమాచారం అందేలా చూడాలని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో నియోజకవర్గ పరిధిలో ప్రతి ఓటర్ కు అవగాహన కల్పించేలా స్వీప్ యాక్టివిటీని అధికారులందరం కలిసి చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆక్టివిటీ ద్వారా పలు రకాల ర్యాలీలు చేపట్టి ప్రతి ఒక్కరిలో ఓటింగ్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యానికి విలువని ఇవ్వాలని అన్నారు. ఈ ర్యాలీ తిరుపతి లోని ఎస్.వి యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. ఏ ర్యాలీలో స్వీప్ నోడల్ అధికారి మురళీ కృష్ణ, జిల్లా అధికారులు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రచందనం స్వాధీనం..

# ఇద్దరు స్మగ్లర్ల అరెస్ట్

**కల్లూరు మేజర్‌న్యూస్:** పులిచెర్ల మండలం కల్లూరు ఘాట్ రోడ్డు మార్గంలో సోమవారం ఉదయం 3 గంటల ప్రాంతంలో అటవీ శాఖ నిఘా విభాగానికి వచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన అటవీ శాఖ సిబ్బంది కల్లూరు నాలుగు రోడ్ల ప్రాంతంలో వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా సుండుపల్లి మండలం అటవీ ప్రాంతం నుండి ఓ కారు అతివేగంగా చిత్తూరు వైపు వెళుతుండగా అటవీ శాఖ సిబ్బంది వెంటాడి వాహనాన్ని పట్టుకోగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన సంజీవి కుమారుడు జయవేల్, పొన్ను స్వామి కుమారుడు మురుగన్ అదుపులోకి తీసుకొని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 364 కిలోలు ఎర్రచందనం పట్టుబడింది. కారుతో సహా రరూ.16 లక్షల విలువ జేస్తుంది. స్మగ్లర్లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పీలేరు డిఎఫ్ఓ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ దాడిలో ఎఫ్ఆర్ఓ వెంకటరమణ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా గళం విజయవంతం...

**- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిలకలూరిపేట నియోజకవర్గ కేంద్రంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గళం బహిరంగ సభను మూడు పార్టీల కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాగణంతో సభను విజయవంతం చేశారని చిత్తూరు జిల్లా టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ నిన్నటి ఎన్నికల నోటిఫికేషన్‌తో ఈ దోపిడీ వ్యవస్థ, దౌర్జన్యాల వైసిపి ప్రభుత్వానికి కాలం చెల్లిపోయింది. ఆంధ్రప్రదేశ్లో ప్రజా వ్యవస్థ పునర్నిర్మాణం జరుగుతుందని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగ వ్యవస్థను ఖూనీ చేస్తూ ప్రజా సంపదను అధికారాన్ని అడ్డం పెట్టుకొని దోచుకొని ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసి, ప్రశ్నించిన వారి పైన తప్పుడు కేసులు పెట్టుతూ పరిపాలిస్తున్న ఈ ప్రభుత్వానికి ఇంక భయపడాల్సిన అవసరం లేదని ప్రజలందరూ భావిస్తున్నారు వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీని ఓడించడానికి ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ నిన్నటితో ఈ నియంత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఈ అరాచక వైసీపీ ప్రభుత్వ పరిపాలనకు కాలం చెల్లిందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులందరూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియంత్రణలో పనిచేస్తుందని ప్రజలు, ఉద్యోగస్తులుగాని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం అందరు పైన ఉన్నదని ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాష్ట్ర ప్రజా సంక్షేమానికి, ఆర్థికంగా అప్పులు ఊబిలో కూరుకు పోయిన ఈ రాష్ట్రాన్ని కాపాడడానికి యువత భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లడానికి ఎన్డీఏ కూటమికి ఇటు జనసేన బిజెపి లతో కలిసి ఎన్నికలలో పోటీ చేయుటకు ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వడం జరిగినది కావున వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసిపి పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేయుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులందరూ కూడా ఈ సాధారణ ఎన్నికలను నిష్పక్షపాతంగా రాజ్యాంగ నిబంధనలు కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సునీల్ చౌదరి, కాంద్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు టీడీపీ నాయకులు

# బాబు నీకిది తగునా!

**- పేదల పరిహారం పసుపు కుంకుమకు?**

**- పరిహారం ఇవ్వకనే ఎపిఐఐసికి భూమి బదలాయింపు**

**- రీ-సర్వేతో వెలుగులోకి - పేదల ఆందోళన**

**గూడూరు, మేజర్‌న్యూస్:** అధికారమే పరమావధి. దానికోసం ఏంత వరకైనా దిగజారుతారనడానికి నిదర్శనం పేదల భూములను పణంగా పెట్టి తమ పబ్బం గడుపుకునేందుకు చేసిన ప్రయత్నం రీ సర్వేతో బట్ట బయలైంది. 2018 సంవత్సరంలో సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు పేదలకు పరిహారం ఇవ్వకనే ఆ నిధులను "పసుపు-కుంకుమ" పేరుతో పక్కదోవ పట్టించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గూడూరు డివిజన్ పరిధిలోని చిల్లకూరు, కోట మండలాల పరిధిలో ఎస్ఇజెడ్, మల్టీ ప్రొడెక్ట్ సెజ్ ఏర్పాటు కోసం వేలాది ఎకరాలు భూమిని సేకరించాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ పాలన సమయంలోనే నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా సింహపురి, మీనాక్షి విద్యుత్ ఉత్పత్తి సంస్థలతోపాటు చింతవరం వద్ద మాస్ అపెరల్ పార్క్ (ఎస్ఇజెడ్), అంకులపాటూరు వద్ద ఎస్‌బిక్యూ ఉక్కు పరిశ్రమ కార్యరూపం దాల్చాయి. వీటితోపాటు కర్లపూడి, బల్లవోలు, వేళ్లపాళెం రెవెన్యూ పరిధిలో కృష్ణపట్నం మల్టీ ప్రొడెక్ట్ సెజ్ ఏర్పాటు కోసం దాదాపు ఆరు వేల ఎకరాలు భూములు సేకరించారు. కోట మండలం కొత్తపట్నం వద్ద లెథర్ పార్క్ ఏర్పాటుకు భూములు సేకరించారు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అకాల మరణంతో తదనంతర ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టలను అటకెక్కించాయని చెప్పవచ్చు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబునాయుడు ఈ ప్రాజెకటలను ముందుకు తీసుకెళ్లినట్లే పరిణామాలు చకచకా సాగాయి. దీంతో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలైన సిబిఐసి (చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్) సాగరమాల, భారతమాల ప్రాజెక్ట్‌ల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టలకు దాదాపు 2000 కోట్ల రూపాయలు పైగా నిధులు కేటాయించడం విశేషం. అప్పటి నుంచి భూములు కోల్పోతున్న రైతులతో రెవెన్యూ ఉన్నతాధికారులు పరిహారం నిర్ణయంపై సంప్రదింపులు సాగిస్తూ వచ్చారు. ఉన్న పుణ్య కాలం కాస్త ఆవిరవడం 2019 ఎన్నికలు ముంచుకు వచ్చేయడంతో సాగరమాల, భారతమాల తదితర కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాలు నిలిచిపోయాయి. అయితే అప్పటి సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల ముంగిట ప్రజలను మభ్యపెట్టే ఎత్తుల్లో భాగంగా కేంద్ర నిధులను 2019 సంవత్సరంలో "పసుపు కుంకుమ" కింద పంపిణీ చేసేందుకు ఈ నిధులు వినియోగించినట్లు తెలుస్తోంది. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భూముల రీ-సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుని దాదాపు పూర్తి చేశారు. ఈ సమయంలోనే గూడూరు డివిజన్‌లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఈ గ్రామాల్లోని భూముల యజమానులు ధృవీకరణ పత్రాలు తీసుకునేందుకు మీ-సేవ, సచివాలయాలకు వెళితే తమ పేర్లు లేకపోగా ఎపిఐఐసి మక్కుదారు అంటూ రావడంతో పేదలు ఆందోళనకు గురౌతున్నారు. భూముల సర్వే సమయంలో పరిహారం వస్తాదని మరోచోట భూమి తీసుకుని జీవనాధారం సాగిద్దామని భావించిన పేదలకు చంద్రబాబు పెట్టిన శఠగోపం ఇపుడు వెలుగులోకి వచ్చింది. కాగా బల్లవోలు గ్రామానికి చెందిన రైతులు దేశం నాయకుడు దువ్వూరు వినయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. తమ భూములకు పరిహారం ఇవ్వకుండానే ఎపిఐఐసికి ఎలా బదలాయిస్తారని ప్రశ్నించారు. రైతులు ఆందోళన అనంతరం తహసిల్దార్‌కు వినతి పత్రం అందచేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్‌పై శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యుజిసి, ఐకెఎస్ ఆధ్వర్యంలో నేటి నుండి 24వ తేదీ వరకు వారం రోజులు పాటు జరిగే మాస్టర్ ట్రైనర్స్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఇన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ పై శిక్షణ కార్యక్రమం సోమవారం జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి యు.జి.సి సెక్ర టరీ ప్రొ.మనీష్ ఆర్. జోషి, డిప్యూటీ సెక్రటరీ డా.శాలిని, ఐకెఎస్ నేష నల్ సెక్రటరీ ప్రొ.గంటి సూర్యనారాయణ మూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేసి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తితో కలిసి ఆరంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులు పాటు భారతీయ విజ్ఞాన పరంపర అనే అంశంపై జరిగే శిక్షణ కార్యక్రమానికి వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విభిన్న అధ్యాపకులకు భారతీయ జ్ఞాన పరంపరలో ఉన్న మహోత్పూర్ణ అంశా లను వారికి తెలియజేస్తూ ఆ విషయాలను ఏ విధంగా ఆధునిక కాలం లో ఆధునిక విజ్ఞానానికి అనుసరించి మనం తెలియజేయాలి అనే విషయంపైన ఇక్కడ ప్రత్యేక శిక్షణ జరుగుతుందన్నారు.



## కాలి నడకన తిరుమలకు యాంకర్ సుమ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనానికి ప్రముఖ యాంకర్ సుమ, కుమారుడు రోషన్‌తో కలసి సోమవారం కాలి నడకన తిరుమలకు చేరుకున్నారు. రాత్రికి వారు తిరుమలలో నే బసచేసి మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శనం చేసుకుంటారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అన్ని రాజకీయ పార్టీలు అనుసరించాలి : కలెక్టర్



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని భారత ఎన్నికల కమిషన్ మార్చి16 న శనివారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని, మన రాష్ట్రంలో నాలుగవ దశలో ఎన్నికలు జరగనున్నాయి అని, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు నడుచుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా జి.లక్ష్మీ శ తెలిపారు.సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వారి ఆధ్వర్యంలో ఎన్నికల సన్నద్ధత పైగుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని భారత ఎన్నికల కమిషన్ మార్చి16 న శనివారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని, మన రాష్ట్రంలో నాలుగవ దశలో ఎన్నికలు జరగనున్నాయని, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు నడుచుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతులు సువిధ యాప్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఏదేని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన అంశాలను గుర్తిస్తే వాటిని సి - విజిల్ యాప్ నందు ఫోటో, టెక్స్ట్, వాయిస్, వీడియో రూపంలో పంపవచ్చని వాటిపై 100 నిమిషాల్లోపు పరిష్కారం చూపించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కలెక్టర్ సూచనల మేరకు డిఆర్ఓ పెంచల కిషోర్ గారు వివరిస్తూ 2023 ఏప్రిల్ 15 నుండి 17 మార్చి24 నాటికి 6,7 8 పార్మ్స్ 9244 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. అందులో ఫారం 6 కు సంబంధించి 4476, ఫారం 6 ఏ - 5, ఫారం 7 - 2475, ఫారం 8- 2288 పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఈఆర్ఓలు ధ్యానచంద్ర, అదితి సింగ్, కోదండ రామిరెడ్డి, చంద్రముని, నిషాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, రవిశంకర్ రెడ్డి, రాంమోహన్ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తితో ప్రాణహాని ఉంది.. భూ కబ్జాలకు పాల్పడలేదు
### - జడ్పీటిసి ఎ.డి.ఎస్ శరవణ

**కుప్పం, మేజర్‌న్యూస్:** తనకు మల్లానూరుకు చెందిన తిరుమలేష్ అనే వ్యక్తి వలన ప్రాణహాని ఉందని.. తనకు రక్షణ కల్పించాలని కుప్పం జడ్పీటిసి ఎ.డి.ఎస్ శరవణ కోరారు.తాను ఎలాంటి భూకబ్జాలకు పాల్పడలేదని ఆయన పేర్కొన్నారు. సోమవారం కుప్పం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కుప్పం మండల పరిధిలోని మల్లానూరు గ్రామంలో 10 ఎకరాల భూమిని కొనుగోలు చేశానని సోమవారం కుప్పం జడ్పీటిసి శరవణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడాతూ.. కుప్పం మండలం, మల్లనూరు పరిధిలోని పొన్నంగురు గ్రామంలో లేట్ వేణుగోపాల్ నాయుడు తండ్రి వరదరాజుల నాయుడు పేరు మీద ఉన్న సర్వే నంబర్ 77 లో విస్తీర్ణం ఎ 12.16 సెంట్లు భూమి 2019లో మొదటి భార్య కే జే జయ లక్ష్మి కుమారులు వెంకటపతి పేరుమీద పాస్ బుక్ పొంది ఉన్నారని తెలిపారు. వెంకటపతి మీద ఆర్డీవో కార్యాలయం ముందు కేసు రెండవ భార్య జయమ్మ కుమారుడు వేసి ఉన్నారని,, దావా రాఘవులు వెంకటపతి రాసి వాపుసు తీసుకొని, వెంకటపతి రాఘవలకు అపిడివేట్ నా తమ్ముడే అని రాసిస్తూ ఆర్డిఓ కోర్టు నందు వేసి ఉందు కేసు వాపుసు తీసుకున్నట్లు తెలిపారు. కేశవ మూర్తి, మనోహర్ , పరిమళ ,సులోచన, ప్రేమవాణి దగ్గర శరవణ 4.5/12 భాగం కొన్నట్లు తెలిపారు. వేణుగోపాల్ నాయుడు చేసిన అప్పు సప్తగిరి గ్రామీణ బ్యాంకు నందు పిఎసిఎస్ ఆవులనత్తం నందు ఉన్న బాకీ కృష్ణ మూర్తి చేత అదనం రూపాయలు కట్టించి సీతారాఘవులు పాసుబుక్కు, చెల్లు రసీదు, డబ్బు కట్టిన పేపర్స్ ఒరిజినల్ అన్ని కృష్ణమూర్తి కి సీతా రాఘవులు అనే అతను తీసి ఇచ్చినట్లు తెలిపారు. వెంకటపతి గ్రామీణ



బ్యాంకు చెల్లు రసీదు డాక్యుమెంట్ తన దగ్గరే ఉన్నట్లు తెలిపారు. ఎలాగైనా తిరుమలేశు వగైరాల భూమిని మోసం చేయాలని చూస్తున్నారని.. ప్రతి భూమి హక్కు దారునికి బ్యాంకు ద్వారా మరియు హ్యాండ్ క్యాష్ ఇచ్చి తీసుకున్న భూమి కబ్జా అనే పదానికి ఈ భూమికి ఏమి సంబంధం లేదు అన్నారు. తనకు అగ్రిమెంట్ రాసి ఇచ్చిన వారి ఫొటోస్, వీడియోస్, బ్యాంక్ స్లిప్స్ అన్నీ ఉన్నాయని తెలిపారు. కోట్ల రూపాయలు ఇచ్చి కొనుకొని వ్రాసుకున్న భూమి కబ్జా ఎలా అవుతుందన్నారు. తాను కొనుగోలు చేసిన భూమి ఏ పార్టీకి సంబంధించినది కాదని పూర్తి వివరాలకు తనను సంప్రదిస్తే అన్ని డాక్యుమెంట్స్ చూపెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తిరుమలేష్ పలుమార్లు తన పై దాడికి పాల్పడ్డారని, తిరుమలేష్ పై పోలీసులకు పలుమార్లు పిర్యాదు చేశామన్నారు. తిరుమలేష్ నుండి ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించాలని కోరారు.

## రాజకీయ పార్టీల ఫోటోలు, హోర్డింగులు, ఫ్లెక్సీలు తొలగించండి

**సోమల, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ అమలలో ఉన్న కారణంగా మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రభుత్వ ప్రైవేటు భవనాలకు విద్యుత్ స్తంభాలకు బస్సు సెంటర్ లకు ఇతర ప్రాంతాలలో ఉన్న రాజకీయ నాయకుల ఫోటోలు



ఫ్లెక్సీలు, హోర్డింగులను స్వచ్ఛందంగా ఆయా పార్టీలకు సంబంధించిన వారు తొలగించాలని ఎంపీడీవో నారాయణ అన్నారు. సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు సచివాలయాలు బస్సు షెల్టర్లు ఇతర ప్రైవేటు గోడలు విద్యుత్ స్తంభాలకు ఉన్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను ఫోటోలను కరపత్రాలను పంచాయతీ పారిశుధ్య సిబ్బంది ద్వారా తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి పలు సూచనలు అందజేస్తూ ఎన్నికల కోడ్ అమలు కారణంగా నాయకుల ఫోటోలు జెండాలు హోర్డింగులు ఫ్లెక్సీలు మండలంలో ఎక్కడ గాని ఏ పంచాయతీ పరిధిలో గాని కనిపించకూడదని విగ్రహాలకు కూడా ముసుగులు ధరింప చేయాలని అదేవిధంగా వేసవి దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు ఇతర సౌకర్యాలు సమస్య లేకుండా అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి జయశంకర్, సుధాకర్ కుమార్,దివ్య భారతి సచివాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## వైకాపా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరొక్కసారి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో పుంగనూరు శాసనసభ అభ్యర్థిగా గెలిపించాలని వైకాపా శ్రేణులు పిలుపునిచ్చాయి. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుంగనూరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ వస్తుందని పలువురు వైకాపా నేతలు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని కోరుతూ పట్టణంతోపాటు పలు పంచాయతీలలో మోటార్ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. పుంగనూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరిగిందని అభివృద్ధిని చూసి ప్రజలందరూ అత్యధిక మెజార్టీతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. ఆమినగుంట నుంచి బజారు వీధి చౌడేపల్లి పట్టణంలో భారీగా స్కూటర్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నడింపల్లి దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, వైకాపా మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు, మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ సుధాకర్ రెడ్డి చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాల వైకాపా యువజన కార్యదర్శి మిద్దింటి కిషోర్, రాష్ట్ర ఆర్యవైశ్య విభాగ కార్యదర్శి గ్రెందెం మంజునాథ్ సింగిల్ విండో పి హెచ్ సి చైర్మన్లు రవిచంద్ర రెడ్డి , కళ్యాణ్ భరత్ వైకాపా జిల్లా సేవాదళ్ కార్యదర్శి హరీష్ రాయల్, మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర నారాయణ, మాజీ ఎంపీపీలు శ్రీరామ్‌రెడ్డి, ప్రకాక్, రుక్మిణమ్మ, సర్పంచ్ శ్రీరాం, భరత్, వరుణ్ బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుడు పవన్ రాయల్, తొండ శ్రీరాములు రూపా రేఖ,యస్సి సెల్ మండలాధ్యక్షులు వరదన గోవిందయ్య,సోషియల్ మీడియా కో-ఆర్డినేటర్, మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### జనసేన లీగల్ సెల్ ప్రతినిధుల సమావేశంలో ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** రాష్ట్రం అభివృద్ధి చెందాల అన్న, రాక్షసి పాలన కు శరణ గీతం పాడాలన్న టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం ఓ ప్రవేట్ హోటల్ లీగల్ సెల్ ప్రతినిధులతో టీడీపీ బీజేపీ ఉమ్మడి తిరుపతి అభ్యర్థి అరణి శ్రీనివాసులు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి జనసేన జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం కాపాడాల్సిన బాధ్యత అందరికి ఉందని, అందులో ముఖ్యంగా న్యాయవాదుల పాత్ర కీలమైనదాని చెప్పారు. త్వరలో న్యాయవాదులతో భారీ సభ నిర్వహించి వారి సేవలు వినియోగించుకుంటం అని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెంది రాక్షస పాలనా అంతంకావాలంటే మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలవాల్సిన అవసరం ఏర్పడిందని వీరి కలయిక విజయానికి సంకేతం అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ తిరుపతి సీటును అరణి శ్రీనివాసులుకి ఇచ్చారాని ఆయన మాటే మాకు వేదం శిరోధర్యం అని తాము అంత కష్టపడి పని చేసి గెలిపించుకుంటాం అని తెలియజేసారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రపంచంలోనె బలమైన మోడీ, అనుభవం కలిగిన చంద్రబాబు, రాష్ట్ర భవితకు మార్గదర్శకుడు ఇలాంటి గొప్ప నాయకుల కలయిక మన భవిషత్తు కోసం అవ్వటం మనకు చాలా గర్వకారణం అన్నారు.ప్రజాస్వామ్యాన్ని చట్టాన్ని పరిరక్షించేవారు న్యాయవాదులు అన్నారు. జనసేనలోని లీగల్ సెల్ నాయకులు ఎవరికీ సమస్య వచ్చిన వెంటనే స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. త్వరలో తిరుపతి లోని న్యాయవాదులు అందరితో పెద్దఎత్తున సభ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన లీగల్ సెల్ ఉపాధ్యక్షురాలు కంచి శ్యామల, జిల్లా, నగర లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పౌర గ్రంథాలయ నిర్వహణపై పునఃశ్చరణ తరగతులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** లైబ్రరీ ఫౌండేషన్ వారి మినిస్ట్రీ, ఆఫ్ కల్చర్ భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 19 మంగళవారం నుంచి 23వ తేదీ వరకు ఐదు రోజులపాటు పౌర గ్రంథాలయ నిర్వహణపై పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ లైబ్రేరియన్ ప్రొఫెసర్, కే సురేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, రాష్ట్రాల నుంచి సుమారు 75 మంది పౌర గ్రంథాలయ ఉద్యోగులు పాల్గొంటారని పేర్కొన్నారు. వీరికి పౌర గ్రంథాల నిర్వహణపై కులంశాలపై దేశం నలుమూలన నుంచి విచ్చేసే ఏక గ్రంథాలయం ప్రత్యేక గ్రంథాలయ శాస్త్రవేత్తలచే శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రానున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నాం

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని భారత ఎన్నికల కమిషన్ మార్చి16 న శనివారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని, మన రాష్ట్రంలో నాలుగవ దశలో ఎన్నికలు జరగనున్నాయి అని, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు నడుచుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా జి. లక్ష్మీ శ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వారి ఆధ్వర్యంలో ఎన్నికల సన్నద్ధత పైగుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని భారత ఎన్నికల కమిషన్ మార్చి16 న శనివారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని, మన రాష్ట్రంలో నాలుగవ దశలో ఎన్నికలు జరగనున్నాయని, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు నడుచుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతులు సువిధ యాప్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఏదేని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన అంశాలను గుర్తిస్తే వాటిని సి - విజిల్ యాప్ నందు ఫోటో, టెక్స్ట్, వాయిస్, వీడియో రూపంలో పంపవచ్చని వాటిపై 100 నిమిషాల్లోపు పరిష్కారం చూపించడం జరుగుతుందని తెలిపారు. సాక్షం యాప్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈఆర్ఓ లు వారి పరిధిలో ఎంసిసి టీమ్ లు పక్కాగా పనిచేసేలా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, ఉల్లంఘనలు ఉండరాదని సూచించారు. స్టార్ క్యాంపెయినర్, వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల అభ్యర్థి వారి పర్యటనలో ఎన్నికల ప్రవర్తనా నియమావళినిఅనుసరించాల్సి ఉంటుందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ సూచనల మేరకు డిఆర్ఓ పెంచల కిషోర్ గారు వివరిస్తూ 2023 ఏప్రిల్ 15 నుండి 17 మార్చి24 నాటికి 6,7 8 పార్మ్స్ 9244 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. అందులో ఫారం 6 కు సంబంధించి 4476, ఫారం 6 ఏ - 5, ఫారం 7 - 2475, ఫారం 8- 2288 పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఈఆర్ఓలు ధ్యానచంద్ర, అదితి సింగ్, కోదండ రామిరెడ్డి, చంద్రముని, నిషాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, రవిశంకర్ రెడ్డి, రాంమోహన్ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రాజా కుళ్లాయప్పకు ఘనంగా సన్మానం



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** నూతనంగా పదవి బాధ్యత చెప్పిన వెదురుకుప్పం ఎస్ఆర్ పురం ఎస్సైలను నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు సన్మానించారు. సోమవారం చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఆర్ పురం ఎస్సై రాజా కుళ్లాయప్ప వెదురుకుప్పం ఎస్సై వెంకటేశ్వర్లు ను నేషనల్ ఉమెన్స్ రైట్స్ అధ్యక్షులు గజేంద్ర, సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నేషనల్ ఉమెన్స్ రైట్స్ అధ్యక్షుడు గజేంద్ర మాట్లాడుతూ.. మా దృష్టికి ఏదైనా ప్రజల సమస్యలు వచ్చిన వెను వెంటనే మా నేషనల్ హ్యూమన్ రైట్స్ బృందం అధికారుల సహకారంతో వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి నేషనల్ వుమెన్ రైట్స్ ఉపాధ్యక్షులు ఢిల్లీ బాబు, నేషనల్ కన్వీనర్ చంద్రశేఖర్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ శాంతి కుమార్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ రాజేష్ మండల్ డైరెక్టర్ గోవిందరాజులు నగిరి మండల వైస్ ప్రెసిడెంట్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్సీ భరత్



**శాంతిపురం మేజర్ న్యూస్...** 2024 సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ గడియలు సమీపిస్తున్న తరుణంలో కుప్పం వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎమ్మెల్సీ భరత్ తన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం అనేకర పంచాయతీ గ్రామంలో ప్రారంభించారు. సాయంకాలం మండల పరిధిలోని అన్ని కర్ర పంచాయితీ చెట్టేపల్లి ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించి వైకాపా జెండాను ఆవిష్కరించారు. అనంతరం గడపగడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేశారు. మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తే మరింత సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందజేస్తామన్నారు. అందుకు ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి జిల్లా బిసి ఉపాధ్యక్షుడు భద్ర లోకేష్ రెడ్డి పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, నాయకులు సర్పంచ్ శంకర్ వెంకటరామరెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ఫోటోలు,
# హోర్డింగులు, ఫ్లెక్సీలు స్వచ్ఛందంగా తొలగించండి

### ఎంపీడీవో నారాయణ



**సోమల, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ అమలలో ఉన్న కారణంగా మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రభుత్వ ప్రైవేటు భవనాలకు విద్యుత్ స్తంభాలకు బస్సు సెంటర్ లకు ఇతర ప్రాంతాలలో ఉన్న రాజకీయ నాయకుల ఫోటోలు ఫ్లెక్సీలు, హోర్డింగులను స్వచ్ఛందంగా ఆయా పార్టీలకు సంబంధించిన వారు తొలగించాలని ఎంపీడీవో నారాయణ అన్నారు. సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు సచివాలయాలు బస్సు షెల్టర్లు ఇతర ప్రైవేటు గోడలు విద్యుత్ స్తంభాలకు ఉన్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను ఫోటోలను కరపత్రాలను పంచాయతీ పారిశుధ్య సిబ్బంది ద్వారా తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి పలు సూచనలు అందజేస్తూ ఎన్నికల కోడ్ అమలు కారణంగా నాయకుల ఫోటోలు జెండాలు హోర్డింగులు ఫ్లెక్సీలు మండలంలో ఎక్కడ గాని ఏ పంచాయతీ పరిధిలో గాని కనిపించకూడదని విగ్రహాలకు కూడా ముసుగులు ధరింప చేయాలని అదేవిధంగా వేసవి దృష్ట్యా ప్రజలకు త్రాగు నీరు ఇతర సౌకర్యాలు సమస్య లేకుండా అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డి లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి జయశంకర్, సుధాకర్ కుమార్,దివ్య భారతి సచివాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పొట్లపూడి జయన్న వర్ధంతి కి
# నివాళులు అర్పించిన కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట పట్టణంలో అందరికీ సుపరిచితుడుగా జనరల్ స్టోర్ వ్యాపారస్తుడిగా ప్రసిద్ధికి గాంచిన జయన్న సంవత్సరం క్రితం అసువులు బాసిన పొట్లపూడి జయన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం నాయుడుపేటలోని బజారు వీధిలో గల వైసిపి తిరుపతి జిల్లా ట్రేడ్ సెక్రెటరీ సంజీవన్న యువసేన అధ్యక్షుడు పోట్లపూడి రాజేష్ నివాసానికి సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సంజీవయ్య చేరుకొని స్వర్గీయ జయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కిలివేటి సంజీవయ్య పొట్లపూడి రాజేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి, జయన్న ఆత్మ శాంతి చేకూరాలని . అలాగే కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని కోరారు. అలాగే జయన్న ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిలివేటి సంజీవయ్య తో పాటు నెల్లూరు జిల్లా ఎన్ డి సి సి బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, మాజీ ఎన్ డి సి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ రాము. కౌన్సిలర్లు షబ్బీర్, భావన్, కౌన్సిలర్ ధారా రవి, వైసిపి నాయకులు పేర్నాటి రాహుల్. స్టాలిన్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గర గరా తిప్పడానికి సిద్ధమైన యువత

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని చెంబేడు చావాలి గ్రామానికి చెందిన యువత దాదాపు 100 మంది యువత వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చిల్లకూరు లోని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నివాసం నందు మండల కన్వినర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో పార్టీ చేర్పుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు, నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చెంబేడు,చావాలి యువత చురుగ్గా పనిచేసి సియం జగన్ మెహన్ రెడ్డి ని మరోమారు ముఖ్యమంత్రి చేసుకోవాలని వారికి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలకు ఎంతో సమయం లేదని పార్టీ ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పనిచేసి మండలంలో అధ్యధిక మెజారిటీ తెచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గన్ని రాష్ట్రములో మొదటి స్థానంలో అధ్యధిక మెజారిటీ తెచ్చి జగన్ మోహన్ రెడ్డి కి బహుమతిగా ఇస్తామని వారు సభాముఖంగా తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలో ఏ పంచాయతీ అధ్యధిక మెజారిటీ వస్తుందో వారికి రాబోయే రోజుల్లో ఉన్నతమైన పదవులు లభిస్తాయని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. మండలంలో క్లీన్ స్వీప్ దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం చెంబేడు చావాలి యువత ని పార్టీ కండువ కప్పి వారిని పార్టీలోకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ డి.సి. సి. బి కలికి మాధవ రెడ్డి,జేసీస్ కన్వినర్ కరుణం రఘునాయుడు, వైస్ ఎంపిపి బెల్లపు వెంకట వెంకటరాఘవ రెడ్డి, నాయుడుపేట ఏఎంసి వైస్ చైర్మన్ కట్టా బాలసుబ్రహ్మణ్యం, నాయుడు ఏఎంసి డైరెక్టర్ గుండాల సురేష్ రెడ్డి, చెంబేడు సర్పంచ్ పిన్నాబత్తిన ధర్మయ్య, చిల్లకూరు సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, నాయకులు ఎల్లు మెహన్, శ్రీపురం మునిరాజ అట్ల కృష్ణయ్య, సోషల్ మీడియా సైనికులు ఇలుపూరి నాగరాజు, సొటూరు నాగరాజు, వంశీ, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై ఊరేగిన
## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి

**సోమల,మేజర్ న్యూస్:**



మండలంలోని ఆవులపల్లె శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో సోమవారం స్వామివారు శ్రీదేవి భూదేవి సమేత హనుమంత వాహ నంపై పురవీధులలో ఊరేగారు. ఉదయం మూల విగ్రహానికి ప్రత్యేక అలంకరణ అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి హనుమంత వాహనంపై సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు తమ ఇండ్ల వద్దకు వచ్చిన స్వామి వారిని కర్పూర హారతితో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్** ..రామచంద్రాపురం: ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు 9 గంటలకు అనుమతించారు ఈ సందర్భంగా ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు మాట్లాడుతూ మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో 426 మంది విద్యార్థులకు గాను 414 మంది హాజరైనట్లు చెప్పారు. కెకెవీపురంలో 48 మందికి గాను 47, కమ్మ కండ్రిగ 87 గాను 84, సొరకాయల పాలెం 132 మంది గాను 126 మంది, కుప్పం బాదూరు 80 మంది గాను 79, నెత్తకుప్పం 79 గాను 78 మంది విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు. ఇందులో 12 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించినట్లు వివరించారు.